జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి24(ప్రజాజ్యోతి): అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున

మిగతా12లో..

స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

మార్చి 28న నోటిఫికేషన్, మార్చి 23న పోలింగ్

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 25 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 17 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:19 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

- కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం
- ఎంపీల పెన్షన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ,మార్చి24(ప్రజాజ్యోతి): పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను

మిగతా 12లో..

ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

సీఎస్‌ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు.

మిగతా 2లో..

కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

- మంత్రివర్గ విస్తరణ, తదితర అంశాలపై చర్చ
- సీఎం రేవంత్, భట్టి తదితరుల రాక

న్యూఢిల్లీ,మార్చి 24(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు,

మిగతా 2లో..

తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు

జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

- అరెస్ట్ చేయొద్దంటూ ఉత్తర్వులు
- విచారణకు హాజరు కావాలని ఆదేశం

న్యూఢిల్లీ,మార్చి 24(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ.. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు.

మిగతా 2లో..

ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ,మార్చి 24(ప్రజాజ్యోతి): భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ

మిగతా 12లో..

కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- మూల్యాంకనంలో నాణ్యతలేదని పిటిషన్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,మార్చి 24(ప్రజాజ్యోతి): గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు.

మిగతా 2లో..

ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ-సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్స్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది

మిగతా 12లో..

బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలు

ఎంఎంటీఎస్ ఘటనపై ఎమ్మెల్సీ కవిత

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు

మిగతా 12లో..

హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది

మిగతా 12లో..

పల్లెల్లో పడేకేసిన పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు
- నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు
- జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డు
- కాంగ్రెస్ పాలనకు ఇది పరాకాష్ట
- ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపణ
- జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని స్పీకర్‌కు వినతి

హైదరాబాద్, మార్చి24(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు

మిగతా 2లో..

పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్

మిగతా 2లో..

అక్షరానికి సామాజిక ప్రయోజనం కలిగించే

పాత్రికేయ వృత్తిలో

చేరాలనుకుంటున్నారా?

సమాజాభివృద్ధి పట్ల ఆకాంక్ష, భాష మీద పట్టు మీకు ఉంటే ఈ ప్రకటన కచ్చితంగా మీ కోసమే

ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

జాతీయ తెలుగు దిన పత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

9440231967

7989694528

సంపాదకీయం

కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

మొదటిపేజీ తరువాయి..

నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే.

రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు.

భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

పల్లెల్లో పడేకేసిన పాలన

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.' అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు.

నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

ఖజానా ఖాళీచేస్తూ పోతే ఎలా? అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్,మార్చి24(ప్రజాజ్యోతి): ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బర్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

మొదటిపేజీ తరువాయి..

3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.



అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

మొదటిపేజీ తరువాయి..

నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

మొదటిపేజీ తరువాయి..

కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించిచినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷-రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు.

శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

మొదటిపేజీ తరువాయి..

కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది.

In the court of the JUNIOR CIVIL JUDGE at Adilabad
O.S. No. 95/2023
Between:
Bank of Maharashtra ... Plaintiff
And
Jangili Istari & Others ... Defendants
To
Jangili Istari S/o Ashanna,
Age: 51 Yrs, Occ: Agriculture,
R/o H.No. 2-609/1700/A, KRK Colony, Mavala, Adilabad
Whereas, the Plaintiff has instituted a suit for the recovery against you for Rs. 4,53,283/-
You are here by required to appear to in this court on 30-04-2025 at 10:30 A.M. in person or by pleader duly instructed able to answer all material question relating to the above proceeding.
Also take notice that in default of your appearance on the aforesaid day these issues will be settled and the petitioner hear and determined in your absence. You shall also bring with you or send by your pleader any document on which intend to rely in support of defense, You are required to file a written statement in the court.
Sd/-
Bipin Kumar Patel
Advocate for the Plaintiff,
ADARSH Building,
N.H. No.7, Adilabad
Mobile: 09963934500
Dt: 24-03-2025

బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

◆ డాక్టర్ రాజా రమేష్, బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి

ప్రజాజ్యోతి మార్చి 24(చెన్నూర్) : మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ, హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్ సోమవారం రోజున చెన్నూరు పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, కనీస అవగాహన లేకుండా ఆరోపణలు చేసిన బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో అతనిని ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుని ఆయన అక్రమాలను ప్రజల ముందు ఎండగడతామని వారు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనం అని, ఆయనకు చేతనైతే తెలంగాణకు నిధులు తేవాలని సూచించారు. ఇంకొసారి కెసీఆర్ పై కానీ బీఆర్ఎస్ పార్టీ పైన కానీ నోరు జారితే ఖబడ్దార్ బండి సంజయ్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదనబోయిన కృష్ణ, బడికెల సంపత్, మాజీ ప్రజాప్రతినిధులు నవాజ్ షరీఫ్, మంత్రి బాపు, మోతే తిరుపతి, రేవెల్లి మహేష్, సురేష్ రెడ్డి, జోడు శంకర్, నాయిని సతీష్, శ్రీను, జిలీల్, ఆశిష్, నయాబ్, ప్రశాంత్, అశోక్, బోగే భారతి, సురేష్, శేఖర్, పాల్గొన్నారు.

ప్రజలకు మంచి పోలీసు సేవలను అందించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
- స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు నాయ కత్వ లక్షణాలు కలిగి ఉండాలి
- ప్రజలతో సత్సంబంధాలను మరింత మెరుగుపరచుకోవాలి
- ప్రతి ఒక్క పోలీసు కు పోలీస్ క్రమశిక్షణ తప్పనిసరి
- జిల్లావ్యాప్తంగా అసాంఘిక కా ర్య కలాపాలను, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి
- జిల్లా వ్యాప్తంగా "పోలీసు మీకో సం" కార్యక్రమాలను నిర్వహిం చాలి
- విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానా న్ని తిరిగి మరింత పటిష్టంగా నిర్వహించాలి
- కోర్టు మానిటరింగ్ పద్ధతిని స మీక్షించి నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి
- జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 24, (ప్రజా జ్యోతి) : జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్చార్జిల తో, సీఐలతో, డిఎస్పి లతో సి బ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. సిబ్బంది ఇ కనుండి తీసుకోవాల్సిన, పా టించవలసిన పద్ధతులపై స మీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ జిల్లా వ్యా ప్తంగా పోలీసు సిబ్బంది ప్రజల తో మమేకంగా ఉంటూ సత్సం బంధాలను మెరుగు పరచు కో వాలని తెలిపారు. జిల్లా వ్యా ప్తంగా ఉన్న అసాంఘిక కార్యక లాపాలను పూర్తిగా రూపుమా పాలని ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాలు పూర్తిగా రూ పు మాపాలని,వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సి బ్బంది కృషి చేయాలని తెలిపా రు. అదే విధంగా పోలీస్ స్టేష న్ లో విధులు నిర్వహిస్తున్న సి బ్బందికి, ప్రతి ఒక్కరికి క్రమశిక్ష ణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధుల లో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపా రు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవి నీతికి దూరంగా ఉంటూ, నిజా యి తీగా ప్రజలకు సేవలందిం చాలని తెలిపారు. జిల్లాలో ఉ న్న రౌడీలను గ్యాంగులను ఏరి వేసే దిశగా విధులను నిర్వర్తిం చాలని సూచించారు.ప్రతిరోజు సిబ్బంది సకాలంలో ప్రజలకు హాజరయ్యేలా చూసుకోవాలని తెలిపారు. సిబ్బందికి వీక్లీ ఆఫ్ వచ్చే విధంగా ప్రణాళికలు త యారు చేసుకోవాలని, ప్రతి ఒ క్క సిబ్బందికి ఎలాంటి అడ్డం కులు లేకుండా తనదైన సెల వులను సాధ్యమైనంత త్వర గా మంజూరు చేయాలని తెలి పారు. సిబ్బంది అందరికీ ఎ లాంటి సమస్యలను తెలుసు కుని పరిష్కరించాలని, లేని యెడల తన దృష్టికి తీసుకురా వాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగిం చుకుంటూ ప్రజలలో అవగా హన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉండే విధం గా చూసుకోవాలని అదేవిధం గా సిబ్బంది అందరికీ అన్ని వి ధులకు పూర్తి పరిజ్ఞానాన్ని క ల్పించి చైతన్య పరచాలని తెలి పారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీ వీ కెమెరాల ఏర్పాటను ప్రజల కు వివరించి ప్రతి గ్రామంలో ప్ర జలు సీసీటీవీ కెమెరాలు ఏర్పా టు చేసే విధంగా చైతన్య పర చాలన్నారు. ఎస్పైలు, సీఐలు పోలీసు మీకోసం కార్యక్రమం లో భాగంగా తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శి స్తూ ప్రజలకు ఉన్న సమస్యల పై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారే జ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పిం చి చైతన్యపరచాలని తెలిపా రు. విలేజ్ పోలీస్ విధానాన్ని తిరిగి పున ప్రారంభించి పటి ష్టంగా నిర్వహించాలని తెలిపా రు. షీ టీం బృందాన్ని ప్రతి గ్రా మాన్ని సందర్శిస్తూ మహిళల పై ఉన్న ప్రత్యేక సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. జి ల్లా వ్యాప్తంగా నాకాబంద్ నిర్వహిస్తూ అక్రమ కార్యక్రమా లను, దొంగ వాహనాలను గు ర్తిస్తూ నిర్వహించాలన్నారు. కో ర్టు డ్యూటీ అధికారులను ప్రతి రోజు సమీక్షిస్తూ నేరస్థులకు క ఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూ డాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహి స్తూ ప్రమాదాలను అరికడు తూ ఉండాలన్నారు. కలప అక్రమ రవాణా, ప్రభుత్వ రా యితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నా రు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాం ఘిక కార్యకలాపాలు నిర్వహిం చకుండా చూడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ లో బ్లూ కోర్ట్ వి ధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎ స్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సి హెచ్ నాగేందర్, సిఐలు, ఎస్సైలు ఆర్ఐలు, ఎస్ఐబి, డిసిఆర్బి, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

247 కేజీల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

బెల్లంపల్లి,మార్చి 24(ప్రజాజ్యోతి) : రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా (ఐపీఎస్) , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజున నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. సోమవారం రోజున తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అచ్చలాపూర్ గోపాల్ నగర్ కు మధ్యలో సన్యాసి మఠం వద్ద డీసీఎం వ్యాన్ లో నుండి కారులో నకిలీ పత్తి విత్తనాలను దంపు చేస్తున్నారని సమాచారం రావడంతో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా అందులో పత్తి విత్తనాలు లభ్రమైనట్లు గుర్తించారు. 247 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని అచులపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు కొనుగోలుదారులు వీటిని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రవాణా సరఫరా చేస్తున్న ముగ్గురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నామని అదేవిధంగా నకిలీ పత్తి విత్తనాల అమ్మకానికి ప్రధాన సూత్రధారి పరార్ లో ఉన్నట్లు డిసిపి వెల్లడించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణం పై కూడా ప్రభావం చూసే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు .రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగానే అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై కిరణ్ కుమార్ మాదారం ఎస్సై సౌజన్య, మండల వ్యవసాయ ఏవో సుష్మ తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

వాంకిడిలోని కేజిబివి పాఠశాల విద్యార్థులకు చట్టాల పైన అవగాహన సదస్సు నిర్వహించిన ఆసిఫాబాద్ షి టీం

వాంకిడి, మార్చ్ 24 ప్రజా జ్యోతి : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస రావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పి శ్రీ ప్రభాకర్ రావు గారి పర్యవేక్షణలో వాంకిడి కేజీబీవీ పాఠశాల నందు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మహిళలపై హింస , ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు.

మహిళా ఎస్సై శిరీష మాట్లాడుతూ.. : వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని

మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు, మహిళా ఎస్సై శిరీష, పాఠశాల ప్రిన్సిపాల్ మీనా, పాఠశాల సిబ్బంది, షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత లు పాల్గొన్నారు.

రెహమాన్ ఫౌండేషన్ ఆధ్వారంలో

పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సహాయం

జైనూర్ మార్చ్ 24 (ప్రజా జ్యోతి) : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలోని రెహమాన్ ఫౌండేషన్ అధ్వారంలో 10 వేలు ఆర్థిక సహాయం సోమవారం రోజున అందజేశారని వారు తెలిపారు అనంతరం రాథోడ్ అనుషా బాయి నరేందర్ నిరుపేద దంపతుల ప్రథమ పుత్రిక రాథోడ్ నందిని కుషాల్ గార్ల వివాహ వేడుకలు సంస్కృతి, సాంప్రదాయల నడుమ వేద మంత్రాలతో సోమవారం ఘనంగా జరిగాయి. ఆడబిడ్డ పెళ్లి విషయాన్ని లింగాపూర్ మండల ఇంచార్జి జా దవిత్ కుమార్ రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ దృష్టికి తీసుకెళ్లి పరిస్థితిని వివరించగా చైర్మన్ గారు ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని లింగాపూర్ రెహమాన్ ఫౌండేషన్ ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా ఆడబిడ్డ కుటుంబ సభ్యులకు అందించి ఆర్థిక భరోసాగా నిలవడం జరిగింది. అనంతరం సభ్యులు వధూవరులను పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లి కార్యానికి సహాయం చేయాలనే సామాజిక సేవా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని రెహమాన్ ఫౌండేషన్ సభ్యులన్నారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాధవ్ కైలాష్, జాధవ్ అజేష్ కుమార్, జాధవ్ రజిత్ కుమార్, ఆడే కేతన్ నాయక్, జాధవ్ వికాస్, రాథోడ్ లఖన్, రాథోడ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమీషనర్

బెల్లంపల్లి, మార్చి 24(ప్రజాజ్యోతి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోణి మావోయిస్టు ప్రభావిత కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లను చేరుకొన్న సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలు, గతం జరిగిన సంఘటనల వివరాలు,ఈ ప్రాంతం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ప్రాంత లోని సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు అధికారులను, సీనియర్ సిబ్బంది అడిగి తెలుసు కోవడం జరిగింది. సిబ్బంది విధుల్లో ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది తో మాట్లాడి వారి వివరాలు, చేస్తున్న విధులు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీపీ కి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్ ఐ బి ఇన్స్పెక్టర్ కర్ణాకర్, చెన్నూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ ఐ శ్యామ్ పటేల్ ఉన్నారు.

సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

- గ్రామల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం మండల అధ్యక్షులు

వాంకిడి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమన గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ సుమారు ఎన్ ఆర్ ఈ జీ ఎస్ 3(మూడు) లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగాఈ సందర్భంగా వారు మండలంలోని పలు గ్రామలలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల రవి, రత్నం తిరుపతి, జాడి శ్రీనివాస్, సిహెచ్ అరుణ్ ,దెంగ్రీ పేంటు, సతీష్,దెంగ్రీ నాందేవ్, సేండ్ పేంటు, శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్థి పన్ను మొండి బకాయిలపై అధికారుల కొరడా

- ఫారెస్ట్ కార్యాలయాలకు తాళాలు వేయడంపై స్థానికుల హర్షం

ప్రజాజ్యోతి మార్చి 24(చెన్నూరు) : సామాన్యులు, ప్రభుత్వ అధికారుల పట్ల వ్యత్యాసం చూపకుండా ఆస్తి పన్నుల వసూళ్ల విషయంలో చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ వ్యవహరిస్తున్న తీరపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజున మున్సిపల్ సిబ్బందితో కలిసి ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంతో పాటు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాలకు తాళాలు వేసి మున్సిపల్ చట్టాల అమలు అందరి పట్ల ఒకేలా వర్తింపజేస్తామని ఆయన చెప్పకనే చెప్పారు. గత ఎనిమిది ఏళ్లుగా ఫారెస్ట్ అధికారులు భారీగా ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంపై మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ కొరడా ఝుళిపించారు. ఎఫ్‌డీవో కార్యాలయం 3లక్షల 43వేల రూపాయలు, ఎఫ్ఆర్వో కార్యాలయం 70వేల రూపాయల పన్ను బకాయిలు ఉన్నప్పటికీ, అధికారులు పన్ను చెల్లించడానికి ఆసక్తి చూపడం లేదని, పలుమార్లు నోటీసులు పంపించినా పట్టించుకోకపోవడంతో ఎట్టకేలకు కార్యాలయాలకు తాళాలు వేసినట్లు ఆయన తెలిపారు. చెన్నూరు మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఆస్తి పన్ను చెల్లించకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, కావున మున్సిపల్ పరిధిలోని వారందరికీ సకాలంలో పన్ను చెల్లించాలని మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఎస్ఐలుగా పదోన్నతి..

- పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది
- పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా

బెల్లంపల్లి, మార్చి 24(ప్రజాజ్యోతి) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యమే ప్రభుత్వ పాఠశాలకు శాపమా

లక్ష్మణ చాంద, మార్చి 24 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలకు శాపంగా మారింది. గత ప్రభుత్వం హయాంలో పాఠశాల భవనం సగం కట్టి వదిలేసిన పాఠశాల గదుల నిర్మాణాలు వాళ్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు అత్యవసరాలు అయినటువంటి మరుగుదొడ్లు లేక చెప్పరాని ఇబ్బందులు పడుతున్నారు.. వంట షెడ్డు నిర్మాణం లేక ఆరుబయట వంటలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇదిలా ఉంటే గత ప్రభుత్వంలోని నాయకులు ఇవన్నీ పట్టించుకోకుండా వ్యక్తిగతంగా వ్యాయామశాల, షటిల్ కోర్టు వేసుకొని పాఠశాల ఆవరణలో బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణం చేపట్టి అక్రమ కరెంటు పెట్టి కాలక్షేపం చేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు. ఇవన్నీ గమనించిన నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ సోమవారం రోజు న పాఠశాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో జరిగిన నిర్లక్ష్య పనుల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను నిలదీయగా మాకంటే ముందు ఉన్న ప్రధానోపాధ్యాయులు పర్మిషన్ ఇచ్చారు. అని అలాగే గేటుకు ఎన్నిసార్లు తాళం వేసిన తాళం పగలగొట్టి మరి లోపలికి వచ్చి కిటికీలను ధ్వంసం చేసి సామాన్ల చోరీ మరియు అసాంఘిక కార్య కలపాలకు పాల్పడు తున్నారని వాపోయాడు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అసంపూర్ణ నిర్మాణ పనులు మరియు మరుగుదొడ్లు, అసాంఘిక కార్యకలాపాల గురించి గౌరవ కలెక్టర్ కు నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరిపురం నాగేష్, బిట్లింగ్ రజనీకాంత్, సిరాజు ద్దీన్, సమ్మెట రవి, అస్గర్, గణేష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బొంతల వారసంత వేలం

బోథ్, మార్చి 24 (ప్రజా జ్యోతి) : బోథ్ మండల కేంద్రంలోని వారసంత వేలంపాటను గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో ఈవో అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ ఎవరైనా వేలం పాటలో పాల్గొనదలచిన వారు గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని తెలిపారు. అలాగే 40వేల ధార వత్తు ను చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వారసంతను వేలం పాటలో దక్కించుకున్న వారు గ్రామపంచాయతీ నిర్ణయించిన నియమ నిబంధనను తూచ తప్పకుండా పాటించాలని తెలియజేశారు.

సద్గురు స్వామి బ్రహ్మోత్సవాలకి
బాసు హనుమంతు నాయుడుకి ఆహ్వానం
– ఆహ్వానించిన ఇర్కిచేడు గ్రామస్తులు కమిటీ సభ్యులు

గద్వాల(ప్రజాజ్యోతి) మార్చ్ 24: గద్వాల్ నియోజకవర్గం కేటి దొడ్డి మండలం ఇర్కి చేడు గ్రామములో ఏప్రిల్ 5వ తేదీన నుండి 7వ తేదీన వరకు జరగబోయే శ్రీరామనవమి సందర్భంగా సద్గురు తిక్క ఈరప్ప స్వామి మఠము నందు నిర్వహించే జాతర మహోత్సవానికి గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడుని ఇర్కిచేడు గ్రామస్తులు మరియు కమిటీ సభ్యులు కలిసి, ఆహ్వాన పత్రికను అందజేసి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్, లక్ష్మీ రెడ్డి, గోపాల్ గౌడ్, జయప్ప, వెంకటప్ప, లక్ష్మయ్య, నర్సప్ప, ఆంజనేయులు, కిష్టప్ప, జిందప్ప, నరసింహులు ఇర్కిచేడు గ్రామస్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కందూరు ఆలయానికి పోటెత్తిన భక్తులు

అడ్డాకుల, మార్చి 24 (ప్రజా జ్యోతి) దక్షిణ కాశీగా పేరుగాంచి కల్పవృక్షాలకు నిలయమైన కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఇటీవల కందూరు రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగియడంతో జాతర ప్రారంభమైంది. కాశీలో తప్ప ఎక్కడ కనిపించని కోరిన కోరికలు తీర్చే కల్ప వృక్షాలు కందూరు ఆలయంలో, కోనేరు చుట్టూ దర్శనమిస్తాయి. మహిళలు కల్ప వృక్షాల చుట్టూ ప్రదక్షిణలు చేసి ముడుపులు కడితే కోరిన కోరికలు తీరుతాయని విశ్వాసం. రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని కల్ప వృక్షాల కింద సేద తీరుతారు. కందూరు జాతరలో కాల్చిన కూర (మటన్) ఎంతో రుచిగా ఉండటంతో భక్తులు ఆసక్తి చూపుతారు. పౌర్ణమి నుండి శ్రీరామనవమి వరకు కందూరు జాతర కొనసాగుతుంది. మహబూబ్నగర్ జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు కందూరు జాతరకు అధిక సంఖ్యలో వస్తుంటారు. పిల్లలకు ఆడుకునే వస్తువుల నుండి మిఠాయిలు, జిలేబీలు, కాల్చిన మటన్ ముక్కలు, జాతరలో లభిస్తాయి. వీటిని కొనడానికి పిల్లలు, మహిళలు, పెద్దలు ఎంతో ఆసక్తి చూపిస్తారు.

తై క్వాండో జిల్లా ప్రెసిడెంట్‌గా తెప్ప శ్రీనివాస్ నియామకం

నాగర్ కర్నూల్, మార్చ్ 24 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్‌గా లయన్ తిప్ప శ్రీనివాస్ నియామకమయ్యారు. ఆదివారం హైదరాబాద్ పట్టణంలోని మలక్ పేట ఎస్,టి,మాజ్ హైస్కూల్లో తైకాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 20 జిల్లాల తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్లు,జనరల్ సెక్రటరీలు మరియు సభ్యులు పాల్గొన్నారు, ఈ సమావేశంలో త్వైకాండ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ బాడీ వారు వివిధ జిల్లాలకు ఎన్నిక అయిన ప్రెసిడెంట్లకు నియామక పత్రాలను అందజేశారు. అందులో భాగంగానే లయన్ డాక్టర్ తెప్ప శ్రీనివాస్ కు తైకాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ,సెక్రటరీ జనరల్ వాహజ్ అలీ ఖాన్,ట్రెజరర్ మారుతి చేతులమీదుగా తై క్వాండో అసోసియేషన్ ఆఫ్ నాగర్ కర్నూల్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ గా లయన్ తెప్ప శ్రీనివాస్ కు,జనరల్ సెక్రటరీ గా రవి కుమార్ లకు నియామక పత్రాలను అందజేశారు.అనంతరం కొత్తగా నియమితమైన సభ్యులకు ట్రైక్వాండో అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగులకు అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలి
– ఏసీపీ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్, మార్చ్ 24 ప్రజా జ్యోతి దివ్యాంగులకు అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎసిపి శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు వట్టెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ సెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ్ ఆర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని సామర్థ్యాన్ని పెంచుకొనుటకు పరిస్థితులు కల్పించాలని వైకల్యం కారణంగా తక్కువ చూపు చూడరాదని వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు.వైకల్యం గల వ్యక్తులను పరిస్థితిలోనైనా హింసించడం క్రూరంగా ప్రవర్తించడం చేరాదని లైంగికంగా వేదించడం ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష, 50వేల ఉంచి 5 లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రుల నుండి,కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా వదిలివేయరాదని,వికలాంగుడు ఓటు హక్కు కలిగి ఉంటాడని విద్యాసంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం,అందరితో సమానంగా విద్యాత్మక అవకాశాలు కల్పించాలని అన్నారు. దివ్యాంగులకు ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని, ఉచిత న్యాయ సలహాకు 15100 కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపాలరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 24 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండలంలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఊట్కూరు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం అర్ధరాత్రి ఊట్కూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అవుసలోని పల్లి గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకోనీ పోలీస్ స్టేషన్ కు తరలించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ

– బాలల పరిరక్షణ సంక్షేమం పైన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎంసీపీసీ సమావేశం
– బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల వ్యవస్థ నాశనం
–పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆటలలో ముందుగా ఉంటారు

గద్వాల(ప్రజాజ్యోతి) మార్చ్ 24:గద్వాల జిల్లా కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో మహిళ శిశు సంక్షేమ శాఖ వారి బాలల పరిరక్షణలో భాగంగా ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ.. బాలలందరు శ్వేతాయుత వాతావరణంలో పెరగాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల మండల అధికారులు,గ్రామస్థాయి అధికారుల సహకారంతో చర్యలుతీసుకోవాలన్నారు, అలానే ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు మహిళా సమాఖ్య వారు అవగాహన కల్పించాలని సూచించారు,అలాగే పాఠశాల సిబ్బంది కూడా పేరెంట్స్ మీటింగ్స్ లో కూడా బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలియజేసారు,అలాగే క్రమం తప్పకుండా పాఠశాలకు పిల్లలు హాజరు అయ్యేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు,అలాగే సంబంధిత అధికారులు అందరూ కూడా గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరిన పిల్లలను మళ్లీ పాఠశాల మనివెయ్య కూడా చూసుకోవాలని కోరారు, ఎండలు ఎక్కువ గా ఉన్నందున పిల్లలు ఎండవాడ కొట్టకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు మరియు పిల్లలచేత పనులను చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డీసీపీఓ నర్సింహ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు

ఆరోగ్య వంతంగా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు, బాలలపై ఏవిధమైన వేధింపులు,అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాలు,బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మనషిక లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చంద్రకళ,ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్,ఎఎస్ఐ వెంకటేష్ గౌడ్,మెడికల్ ఆఫీసర్ మోహన్ కృష్ణ, ఏపీఎం పారిజాత, ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీతమ్మ,లేబర్ ఆఫీస్ సిబ్బంది మోహిన్ పాషా, చైల్డ్ లైన్ శివలీల, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది శ్రీనివాసులు,మహిళా సంఘం అధ్యక్షురాలు సంతోష,స్వచ్ఛంద సంస్థ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబలి కాస్తూ..దూప తీర్చుతూ
పాదచారులు, గ్రామస్తుల దాహాన్ని తీరుస్తున్న అంబలి కేంద్రాలు

నర్వ మార్చి 24 (ప్రజా జ్యోతి) అంబలిమండు వేసవిలో, కరువు కాలంలో కాసింత తాగితే దాహం తీరడమే కాదు ఆకలి కూడా తగ్గుతుంది. ప్రజలకు వేసవిలో దూప తీర్చే అతి ముఖ్యమైన ద్రవ రూప ఆహారం అంబలి. తీవ్రమైన ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు, పాదచారులకు అంబలి పోసి వారి దప్పికను తీర్చుతున్నారు సేవాతత్పరులు. సోమవారం నర్వ మండల పరిధిలోని జంగరెడ్డిపల్లి లో హోటల్ అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని నర్వ ఎస్సై కుర్మయ్య గ్రామస్తులతో కలిసి ప్రారభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామస్తులతో పాటు, జంగం రెడ్డిపల్లి మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు దాహార్తిని తీర్చడం తోపాటు కొంత ఆకలిని తగ్గించినట్లు అవుతుందన్నారు.దారిన పోయేవారు అక్కడ కొద్దిసేపు ఆగి అంబలిని తాగి సేద తీరుతారు. రెండు గ్లాసుల అంబలి తాగితే ఎండాకాలంలో ఎంతో హాయిగా,చల్లగా ఉంటుందన్నారు.అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేసిన అంజయ్య ను ఎస్సై కుర్మయ్య శాలువాతో సన్మానించి అభినందించారు.ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవంచుకోవాలని సూచించారు.అలాగే గ్రామం లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తు లకు సూచించారు. కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు,దొంగతనాలను నివారించవచ్చు.దొంగతనాలు,రోడ్డు ప్రమాదాలు జరిగిన కూడా సిసి కెమెరాల ద్వారా నేరస్తులను త్వరగా పట్టుకునేందుకు వీళవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు, గ్రామస్తులు ఎం భగవంతు, రాజేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, వడ్ల బాలస్వామి, ఎం సాయిలు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 7న, 10వ తరగతి మూల్యాంకన
– మూల్యాంకనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి – జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, మారుతి 24 ప్రజా జ్యోతి పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ ఏడవ తేదీ నుంచి ప్రారంభం కానుందని అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని డిఓ రమేష్ కుమార్ అధికారం ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ పవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు కానున్న పదవ తరగతి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలోని ఏర్పాట్లు పూర్తి చేయాలని మూల్యాంకన చేసే ఉపాధ్యాయులకు కావలసిన బెంచీలు, కుర్చీల ఏర్పాటులతో పాటు జవాబు పత్రాల కోడింగ్ తదితర అంశాలపై చర్చించారు.వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు ఫ్యాన్లు, ఆరోగ్యానికి గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు ఆరోగ్య శాఖ ద్వారా ఏఎన్ఎం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తిరిగి 2 గంటలకు సాయంత్రం 6:00 వరకు స్పాట్ నిర్వహించేలా ఈ సమయంలో ఇతర వ్యక్తులకు లోపలికి అనుమాధించే రాదని స్ట్రాంగ్ రూమ్ వద్ద డ్యూటీలో ఉన్న బందోబస్తు పోలీసులకు సూచించారు.డిఓ వెంట పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు, సహాయ అధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కందూరు ఆలయంలో అన్నదానం

అడ్డాకుల, మార్చి 24(ప్రజాజ్యోతి) దక్షిణ కాశీగా పేరుగాంచి కోరిన కోరికలు తీర్చే కల్ప వృక్షాలకు నిలయమైన కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. కందూరు జాతర ప్రారంభం కావడంతో ఉగాది పండుగ వరకు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

అడ్డాకుల. మార్చి 24 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన తుంగ రంగమ్మ అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ బాధితురాలి కుటుంబానికి బుధవారం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టు ఆంజనేయులు గౌడ్, నేరేడు కొమ్మ మల్లేష్, తుంగ మన్నెంకొండ, తుంగ రాములు, అంజమ్మ లక్ష్మణ్, శ్రీను, జానీ, పాల్గొన్నారు,

అనాథలను ఆదుకోవాలి
డాక్టర్ ప్రేమ్ కుమార్
– తల్లిదండ్రులను కోల్పోయి నిస్సహాయలై ఉన్న ముగ్గురు అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్
– కలెక్టర్ ముగ్గురు పిల్లల బ్రతుకు మార్చే శక్తి కలెక్టర్‌కి మాత్రమే ఉంది
– కలెక్టర్ ముగ్గురు పిల్లలకు సీట్లు ఇప్పించి వారి బ్రతుకు పూలబాటగా చేయాలి
– కలెక్టర్ పిల్లల బ్రతుకు మార్చినప్పుడు ముగ్గురు పిల్లల్లో కలెక్టర్ ఒక దేవుడిగా కనబడతాడు

గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 24: మల్దకల్ మండలం చర్లగర్లపాడు గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు తల్లి దండ్రులను రెండు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోగా.డాక్టర్ ప్రేమ్ కుమార్ ఆ పిల్లలు అనాథలుగా అయ్యారని వారిని ప్రభుత్వం ఆదుకొని వారికి గురుకుల సీట్లు ఇప్పించి పిల్లల భవిష్యత్తు ముందుకు కొనసాగాలంటే వారికి విద్య,వసతి అందించి సహాయం చేయాలని కలెక్టర్ తన విశేష అధికారాన్ని ఉపయోగించి ముగ్గురు పిల్లలకు సీట్లు ఇప్పించి తమ బ్రతుకులు మార్చాలని ఒక ప్రకటన లో తెలిపారు.

ప్రజావాణికి 38 ఫిర్యాదులు

గద్వాల మార్చి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు .జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

- మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని
- 25న చలో ఇంద్ర పార్క్ ధర్నా, హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

చెన్నారావుపేట మార్చి24(ప్రజా జ్యోతి) : చెన్నారావుపేట మండలం పాపాయిపేట గ్రామంలో తెలం గాణ గ్రామ పంచాయతీ ఎంప్లా యిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు జిపి) మండల ప్రధాన కార్యదర్శి కంచదూడయ్య అధ్యక్ష తన జరిగిన సమావేశంలో జిపి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బ దాసి అశోక్, (సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్)(సిఐటియు) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్, హాజరై మాట్లా డుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు రాష్ట్రంలో ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు వేతనాల బకాయి పడ్డాయని వేతనాల కోసం ధర్నాలు చేస్తే తప్ప గ్రాంట్ ఇవ్వని పరిస్థితి ఉంది అని పంచాయతీ కార్మికులు వేతనాలు లేక అలమటిస్తున్నారని ప్రతినిత్యం పనులు చేస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రిగారు గ్రామపంచా యతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు జనవరి నుండి ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని ప్రకటించిన మాట నేటికీ అమలు కాకపోవడం పంచా యతీ ఉద్యోగ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు మొత్తం చెల్లించాలని వేతనాలు నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారాచెల్లించే విధానాన్ని తక్షణమే అమలు చేయాలని రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 వలన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల కార్మికులు అభద్రతా భావానికి లోనై అసంతృప్తితో చాలామంది చనిపో యిన పరిస్థితి ఉందని ఆ విధానాన్ని తొలగించాలని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో ఈనెల 25న చలో ఇందిరా పార్క్ హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఏ శాఖలో లేనటువంటి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని మా పంచాయతీ సిబ్బంది మీదనే పెట్టి దళితులైన 90 శాతం మందిని ఆదివారం సెలవులు పండగ సెలవులు ఉద్యోగ భద్రత లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి గారే పంచాయతీ రాజ్ శాఖను పరిశీలించాలని ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుకై నిర్ణయం తీసుకోవాలని గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందిని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని కార్మిక వర్గం అంతా విజయవంతం చేయాలని కోరడమైనది. కార్యక్రమంలో మండల జన్ను శ్రీను, బొక్కల శ్యామ్ కుమార్, కన్నం యాకయ్య, గుండె ఐలయ్య, చినురు యాకయ్య, మొర్రి శ్రీను, జే యాకయ్య, ఏ కమలయ్య, బి బద్రు, ఎల్ సంతోష్, జి శ్రీను, ఏ కొమురయ్య, ఏ సుధాకర్, బి యుగేందర్, సది, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోండి

- ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు

మరిపెడ, మార్చి 24 (ప్రజాజ్యోతి) : ఈనెల మార్చి 26న,తానంచర్ల గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్శిబిరాన్నిఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవ స్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలల ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు గత వారం రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితొ క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలొ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈసందర్భంగా ఐనాల పరశు రాములు మాట్లాడుతూ ఈనెల 26న, బుధవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ,ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రెగ్యులర్ గా వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని,వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త,తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్, అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి : యువ (ముఖ్య) నాయకులతో సమీక్ష సమావేశం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని బాలరాజ్ దొడ్డి నందు రాయపర్తి గ్రామం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకు లతో సమీక్షా సమావేశం నిర్వహించిన గ్రామ పార్టీ ఇంచార్జి ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎం.పీ పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ ఎస్.అర్.అర్.ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు జఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముప్పై ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

ఆత్మకూరు, మార్చి 24 (ప్రజాజ్యోతి) : మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ముప్పై ఏళ్ళు అలుపెరగని పోరాట ఫలితంగానే చట్ట భద్రత వచ్చిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆత్మకూరు మండలం, నీరుకుళ్ల గ్రామంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోవిందు నరేష్ హాజరైనారు. గ్రామ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో డప్పు సప్పుసప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్ వద్ద గ్రామస్తులను ఉద్దేశించి నరేష్ మాదిగ మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ,మాదిగ ఉపకులాలను సమీకరించి ముప్పై ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. పోరాటం లో ఎన్నో అవరోధాలు, ఇబ్బందులు, కుట్రలు,నిర్బందాలు వచ్చిన మడమ తిప్పని పోరాటం చేశారని అన్నారు.

పోరాటంలో మాదిగ అమరుల త్యాగాలు మరువలేని దని కొనియాడారు. కృష్ణ మాదిగ మిలిటెంట్ స్థాయి ఉద్యమాలు చేస్తూనే,అన్ని రాజకీయ పార్టీలను. దేశ ప్రధాని ని మాదిగ సభకు తీసుకొచ్చి, మెప్పించారని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రింకోర్టు ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని గుర్తించి, వర్గీకరణకు అనూలమైనా తీర్పు ఇచ్చిందని నరేష్ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని కృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం తో అన్ని రాజకీయాల పార్టీల సహకారంతో అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్, నాయకులు సూరన్న, మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు అర్వం. స్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, మాజీ సర్పంచ్ బలరాం, అంబేద్కర్ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా 'కొమ్ము రాజు' నియామకం..

దామెర, మార్చి 23 (ప్రజాజ్యోతి) : జాతీయ మానవ హక్కుల కమిటీ హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా 'కొమ్ము రాజు' ను నియమించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడీగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాల్నే లక్ష్మి మరియు హన్మకొండ జిల్లా చైర్మన్ దుబాసి నవీన్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆద్వర్యం లో హన్మకొండ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా కొమ్ము రాజు ను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా కన్వీనర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో సభ్యుడిగా ఎల్లప్పుడూ రాష్ట్ర చైర్మన్, జిల్లా చైర్మన్ లకు సహకరిస్తామని సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, పేద ప్రజల తరఫున చట్టపరమైన ప్రక్రియలో మన హక్కులకు భంగం కలుగకుండా కృషి చేస్తానని అన్నారు.

గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టండి

మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్

పరకాల మార్చి 24 (ప్రజా జ్యోతి) : జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఏలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె.విజయ భాస్కర్ అన్నారు. పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆర్ డబ్ల్యు యస్, విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఏలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ బోర్లు చెడిపోయినా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నా ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లైతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

కలెక్టర్ పి.ప్రావిణ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజా జ్యోతి) : క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడంతో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం లోపాలను గుర్తించి సరిదిద్దడం, మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీబి రహిత తెలంగాణ, భారతదేశం కోసం కృషి చేయడం వారు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రు లను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్‌గా హనుమకొండ ముల్కనూరు, పరకాల లో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ మరియు ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ,ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు రూపాయలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ జమ చేయబడుతుందని అన్నారు. భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు, అనాధలకు కొండంత అండ ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్

చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, మార్చి 24, ప్రజా జ్యోతి : అనాధలకు కొండంత అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి. పుట్టగానే తల్లి ప్రేమకు దూరమైంది. ఆ చిన్నారి. అల్లారుముద్దుగా చూసుకుంటున్న తండ్రి సైతం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ బాలిక అనాథగా మిగిలింది. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీ కి చెందిన బొమ్మెర సతీష్ కు రక్షితతో 10 సంవత్సరాల కిందట వివాహమైంది. వారికి తొమ్మిదేళ్ల కుమార్తె సాయిప్రియ ఉంది. విధి వశాత్తూ పాప జన్మించిన 9 రోజులకే అనారోగ్యంతో తల్లి రక్షిత చనిపోయారు. గౌడ కులానికి చెందిన సతీష్ కులవృత్తి అయిన తాటిచెట్లు ఎక్కుతూ కళ్ళు గీసి అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజువారి వృత్తిపనిలో భాగంగా తాటి చెట్లు ఎక్కి తిరిగి ఇంటికి వెళ్తుండగా. మండల కేంద్రం శివారులో వరంగల్- ఖమ్మం జాతీయ రహదా రిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సతీష్ అక్కడి కక్కడే మృతిచెందారు. దాంతో సాయి ప్రియ తల్లి తండ్రులు లేక అనాథ అయింది. విషయాన్ని తెలుసుకున్న బి.ఆర్.ఎస్ జిల్లా నాయకుడు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం స్పందించి బాలికను, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బాలిక చదువుకు అయ్యే ఖర్చునుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమారుడు మాజీ సర్పంచ్లు రవీందర్ రెడ్డి గారి నర్సయ్య ప్రసాద్ ఎంపిటిసి రామచందర్ ఫౌండేషన్ ప్రతినిధులు రంగారెడ్డి, సంతోష్ గౌడ్ ,మధుకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సురేందర్ రాథోడ్ స్థానిక బి.ఆర్.ఎస్ నాయ.

బెట్టింగ్‌కు పాల్పడితే సమాచారం ఇవ్వండి

- ఏసీపీ సతీష్ బాబు

పరకాల మార్చి 24 ప్రజా జ్యోతి : క్రికెట్ బెట్టింగ్కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు ప్రారంభమైన సందర్భంగా ఎవరైనా క్రికెట్ మ్యాచ్ల బెట్టింగ్లకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. పరకాల డివిజన్ పరిధిలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్కు పాల్పడితే సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - ఎస్ఎఫ్ఐ

ఎల్కతుర్తి మార్చి 24 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ప్రభుత్వ హైస్కూల్లో సోమవారం రోజున మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ. హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా విద్యార్థులకు అందించాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కావెంజర్లకు నాలుగు ఐదు నెలలు జీతాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సన్నీ అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్వీస్ అవార్డు అందుకున్న రేడియోగ్రాఫర్

- రాస మల్ల కృష్ణ

హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 24, (ప్రజా జ్యోతి) : జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కళాశాలలో హనుమకొండ జిల్లా టిబి ఆఫీసర్ హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉత్తమ సర్వీస్ చేసినందుకుగాను రేడియో గ్రాఫర్ రసమల్ల కృష్ణ కి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందిస్తూ ఉత్తమ సర్వీస్ అవార్డు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా డి ఎం హెచ్ ఓ అప్పయ్య లలిత దేవి మేడం తదితరులు పాల్గొన్నారు

సీపీని మర్యాదపూర్వకంగా కలసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్

హనుమకొండ మార్చి 24 ప్రతినిధి (ప్రజాజ్యోతి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్‌ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు.సిపిని కలసిన వారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవి కిరణ్, బృంద, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పావని,దుర్గ బాయి వున్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ప్రాణ త్యాగాలకైనా సిద్ధం

భీమదేవరపల్లి మార్చి 24 ప్రజా జ్యోతి : ఆభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో సోమవారం నాడు ముల్కనూర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించద్దని డిమాండ్ చేశారు. సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు అన్ని గ్రామాలలో సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాలు ఉన్నందున ముల్కనూరులో కూడా అంబేద్కర్ విగ్రహాన్ని యధాతధంగా అలానే ఉంచాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మండల జేఏసీ చైర్మన్ ద్యాగాల సారయ్య, మాజీ సమ్మక్క సారలమ్మ చైర్మన్ మాడుగుల అశోక్, మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజు, కన్వీనర్ దాట్ల రాజు, బి ఎస్ పి మండల అధ్యక్షుడు బుసమల్ల రాజు, తాడూరి చిరంజీవి , మాడుగుల పోచయ్య , గొర్రె సదానందం, గజ్జెల రమేష్, పోగుల శ్రీకాంత్, గడిపే బిక్షపతి, వేముల జగదీష్, చిట్యాల కిరణ్, సీతంపేట భాస్కర్, పాపక్క, సీతక్క, దళిత బహుజన నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితిలో తొలగించవద్దని తొలగిస్తే ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.

శంబు లింగేశ్వర స్వామి ఆలయ కల్యాణ మండపం నిర్మాణం

మరిపెడ, మార్చి 24 (ప్రజాజ్యోతి) : మరిపెడ మండలం లోని తానంచెర్ల గ్రామంలో శంబు లింగేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణ మండపంను నిర్మిస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి బాల్నే మాణిక్యం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన సెన్సేషనల్ గ్రూప్ అఫ్ కంపెనీ ఎండి తాల్లూరి సతీష్ కుమార్ విజయ దంపతులు సొంత ఖర్చులతో తానంచెర్ల గ్రామం లో శంబులింగేశ్వర స్వామి ఆలయం లో కళ్యాణ మండపాన్ని రూ.3లక్షల రూపాయల వ్యయం తో నిర్మాణం చేపట్టారు.పనులు పూర్తి కావొస్తున్నాయని కళ్యాణ మండపం త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణానికి సహకరించిన ఆ దంపతులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు

ధాన్యం కొనుగోలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతాం

కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు అధికారులు ఏర్పాటు చేయాలి

ధాన్యం రాకను బట్టి అవసరమైతే కోనుగోలు కేంద్రాలు పెంచుతాం

రైతులు రబీ ధాన్యాన్ని తేమ లేకుండా తీసుకురావాలి

బ్రాహ్మణ వెల్లేముల పూర్తితో మర్రిగూడెం చెరువుకు నీళ్లు

కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి

రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

నల్గొండ మార్చి 24(ప్రజాజ్యోతి ప్రతినిధి): ధాన్యం కొనుగోలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు, పిఎసిఎస్ లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబి లో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని, తాటి మట్టలతో నీడను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు న్యాయంగా వ్యాపారం చేయాలని, తప్పులు చేయవద్దని, తేమ పేరుతో అనవసరంగా రైతులను ఇబ్బందులు చేయవద్దని, లేదంటే తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, గతంలో ధాన్యం రీసైకిలింగ్ అయ్యే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ ఎం ఆర్ పి ఉదయ సముద్రం ద్వారా సాగు నీరు అందించామని, దీనివల్ల ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని, శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్ఆర్పి నుండి నీరు తీసుకురానున్నామని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయడం ద్వారా మర్రిగూడెం చెరువుకు నీళ్లు ఇస్తామని, కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి, మునుగోడులో రానున్న మూడు, నాలుగు నెలల్లో కాలువలు పూర్తయితే లక్ష ఎకరాలకు నీరు రానుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని దృవీకరించాలని, దొడ్డు, సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ప్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు అందించడం వలన లక్ష ఎకరాలయకట్టు పెరిగిందని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే కోనుగోలు కేంద్రాలు పెంచుతామన్నారు. గత సంవత్సరం సన్న బియ్యం 45 వేల మెట్రిక్ టన్నుల దాన్యం పండించిన రైతులకు 22 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమంది సన్న ధాన్యం పండించడంపై దృష్టి సారించాలన్నారు. డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నాంపల్లి,మార్చి,24(ప్రజా జ్యోతి): మండలంలోని పసునూర్ కి చెందిన పంబాల యాదయ్య సతీమణి పంబాల శంకరమ్మ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని

పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు.వారి పిల్లల చదువుల విషయంలో ఏ ఇబ్బంది వచ్చినా అండగ ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సల్వాది రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్బాస్, సీనియర్ నాయకులు దండిగ సాలయ్యా ,షేక్ జానీ, చిత్రియాల వెంకన్న, వీరమల్ల శేఖర్, రాజు, రామస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముండ్రా వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు

పబ్లిక్ క్లబ్,లారీ అసోసియేషన్ అభివృద్ధిలో వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

కోదాడ టౌన్ ,మార్చి 24 (ప్రజా జ్యోతి): కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు, లారీ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు ముండ్రా వెంకటేశ్వరరావు మృతి చాలా బాధాకరమని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల

లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణం నయా నగర్ లో అనారోగ్యంతో మృతి చెందిన ముండ్ర వెంకటేశ్వరరావు మృతదేహానికి పబ్లిక్ క్లబ్, లారీ అసోసియేషన్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి సమాజానికి తీరని లోటు అని కోదాడ పబ్లిక్ క్లబ్, లారీ అసోసియేషన్ అభివృద్ధికి ఆయన శక్తి వంచనా లేకుండా కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి,బొల్లు రాంబాబు, ఎలగందుల నరసయ్య, లారీ అసోసియేషన్ నాయకులు నరసయ్య, అవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, క్లబ్ ఉపాధ్యక్షులు వేనేపల్లి సత్యనారాయణ, మేకల వెంకట్రావు, నరసయ్య, చింతలపాటి చంద్రశేఖర్, సుంకారి సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్డీవో కి వినతి

కోదాడ టౌన్ ,మార్చి 24 (ప్రజా జ్యోతి): రైతులు పండించిన రబీ పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు

తక్షణమే ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఇప్పటికే 10 శాతం పంట పొలాలను రైతులు కోసుకున్నారని ఇంకా పది రోజులలో 70% పంటలు కోతకు వస్తాయని వాటిని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతుల వద్ద నుండి దండుకుంటున్నారని అన్నారు. దళారులు రైతుల వద్ద నుండి వడ్లను ఎక్కువ కేజీలు వేసుకుంటున్నారని వాటిని నియంత్రించాలని అన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు వేలువోలు చిట్టిబాబు,రైతులు కనగాల శేషగిరి కనగాల పుల్లారావు,మల్లె బోయిన వెంకటేష్ బాబు,సామినేని రమేష్,వంకాయలపాటి లక్ష్మయ్య,సజ్జ వెంకటేశ్వరరావు, వంకాయలపాటి లక్ష్మయ్య,వై రామ్మూర్తి,జి నాగభూషణం,టీవీ గిరి,నవీన్ తదితరు రైతులు పాల్గొన్నారు.

రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

జుక్క దయాకర్ రెడ్డి

అడ్డగూడూర్ మార్చి24 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండలకేంద్రం లో మూడవ మహాసభ పట్టేటి యాదగిరి అధ్యక్షతన జరిగింది, ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శిలు జక్కా దయాకర్ రెడ్డి, మరియు ఉప్పుల కొమరయ్య హాజరై,మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నిటిని రైతు భరోసా, రైతు రుణమాఫీ, లను వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధులు వెంటనే విడుదల చేసి టెండర్లు పిలిచి కాలువలకు మరమ్మతులు చేసి వ్యవసాయ రంగానికి సాగునీరు గ్రామాలలో తాగునీరు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పాల రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు సబ్సిడీ రేటు పై ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు లేనియెడల గ్రామాలలో అన్ని వర్గాల రైతులను రాజకీయంగా చైతన్యవంతంగా చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని అని అన్నారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహకార దర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, మండల పార్టీ కార్యదర్శి రేకల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, చెడిపల్లి రవీందర్, బోనుగ సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, బొంగు లింగయ్య, జక్కుల దుర్గయ్య, ఎల్లంల

నరేష్, పట్టేటి యాదగిరి, తిరుపతి లక్ష్మీనారాయణ, గుడిలి యాదయ్య, ముక్కాముల మహేష్, గొలుసుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా భానుగా సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సోలిపురం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెడిపల్లి రవీందర్, సహాయ కార్యదర్శిగా బొంగు లింగయ్య, కోశాధికారిగా జక్కుల దుర్గయ్య, మరో 9 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

అంగన్ వాడి కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూర్ ఎం మార్చ్ 24(ప్రజా జ్యోతి) ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామం పరిధి లో గల అంగన్ వాడి సెంటర్ - 3

లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు ఒక్కరోజు ఉపాధ్యాయుల వేషాధారణలో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ మేడి మాధవి,అంగన్ వాడి హెల్పర్ ఎల్లమ్మ, అంగన్ వాడి కేంద్ర చిన్నారులు,వారి తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

ఫాల్గుణ మాసం నాలుగు వ సోమవారం

సూర్యాపేట టౌన్,మార్చి 24(ప్రజాజ్యోతి): పవిత్రమైన ఫాల్గుణ మాసం లో స్థానిక విశ్వనాథ స్వామి ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి,అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించబడును కార్యనిర్వాహక అధికారి యం పి లక్ష్మణరావు,ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు.సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు.భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు.

ఆలయానికి ప్రతి రోజు భక్తులు వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు.అతిపురాతనమైన,మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని,మహా ఆశీస్సులు లభిస్తాయి అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు.ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

డేరా బాబాలపై డేగ కన్ను?

కొలుపు దేవుళ్ళ మాయలో సామాన్య ప్రజలు

చెపితే ఏమవుతుందో అంటూ భయపడుతున్న బాధితులు

చింతపల్లి మండలంలో కొలుపు దేవుళ్ళకు కళ్లెం?

చింతపల్లి మర్చి 23 (ప్రజాజ్యోతి) చింతపల్లి మండలంలోని కొలుపు చెప్పే బాబాలు పూటకోక్కరు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తూ ప్రజలకు కుచ్చుటోపు పెడుతున్నారు. ఇంటిలిజెన్స్ పర్యవేక్ష సరిగ్గా ఉంటే ఈ మోసలను కట్టడి చేయొచ్చు. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో బలవుతున్న సామాన్య ప్రజలు. మంత్రాల మాయలో పడి దేరా బాబులు చెప్పే అబద్ధాలకు ఎంతోమంది సామాన్య ప్రజలు డబ్బులు ఖర్చు చేస్తూ ఇండ్లను గుల్ల చేసుకుంటున్నారు .ఇదంతా ఇదంతా చింతపల్లి మండలంలోని ఓ ట్రెండ్ గా మారింది. ఇప్పటికే చింతపల్లి మండలంలోని కొన్ని గ్రామాల పేరు చెప్తే అక్కడ నిజంగా దేవుళ్ళు కొలువున్నారా లేక ప్రజలను మభ్యపెట్టడానికి దేవుళ్ల

వేషంతో కొలువు దిరినార అంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చింతపల్లి మండలం చుట్టుపక్కల ఉన్నటువంటి ఒక రెండు గ్రామాలలో మాత్రం విచ్చలవిడిగా దేరా బాబాల బాగోతాలుకు అంతే లేకుంటే పోయింది. ఆది, మంగళ, శుక్రవారాలలో ఆ బాబాల ఇంటికి భక్తులు క్యూ కడుతున్నారంటే అక్కడ ఏం జరుగుతుంది. నిజంగానే భక్తుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయా? భక్తి ముసుగులో ప్రజలకు చెప్పే మాయమాటలే భయభ్రాంతులకు గురిచేసి లక్షలు బురిడీ బాబాలకు కట్టబెడుతున్నారా? ఇంతకీ ఆ గ్రామాల్లో ఏం జరుగుతుంది? అధికారులు ఎందుకు కన్నెత్తి చూడడం లేదు? మోసపోయే వరకు ప్రజలను పట్టించుకోరా? దేరా బాబాలంటే అధికారులకు భయమా? లేక అక్కడి నుండి అధికారులకు ఏమన్నా అందుతున్నాయా అంటూ ఇలా మండలంలోని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికే మోసం చేసేన దేరా బాబాలు పోలీస్ కేసులలో ఊసరలు లెక్కబెడుతున్న కొందరు మాత్రం ఎంచ్చగా ఎలాంటి భయం లేకుండా వాళ్ల పని వాళ్లు చేసుకుంటూ పోతు సొమ్ము చేసుకుంటున్నారు. అయితే మోసపోయిన ప్రజలు మాత్రం బయట చెప్పలేక భయనీకి గురవుతున్నారు.అయితే ఈ కొలుపు దేవుళ్లపై జిల్లా అధికారులు ఓ కన్ను పెట్టె ఉంచినట్లు సమాచారం. పిర్యాదుతో కొలుపు దేవుళ్ళ దుకాణలకు తాళాలు పడే అవకాశం ఉందని సమాచారం.ఏది ఏమైనా మండల జిల్లా అధికారుల యంత్రాంగం కదిలి దేరా బాబాలకు కళ్లెం వేయాల్సిందిగా కోరుతున్నారు.

ఒక మూడవిశ్వాసం ప్రజలను ఒకటి చేకటి కూపంలో నెట్టి వేస్తుంది. ఆధ్యాత్మిక ముసుగులో కోట్లాది రూపాయల ప్రజాల సొమ్మును కోళ్లగొడుతున్నారు. ఎవరో ఒకరు వీరికి వ్యతిరేకంగా భిన్న స్వరూపం వినిపిస్తే నిజాయితీగల అధికారులు ఈ దేరా బాబాలను కటకటలోకి పంపడం ఖాయం.క్రిమినల్ కేసులు నమోదై ఎంతోమంది బురిడీ బాబాలు జైలు పాలయ్యారు.అయినా ఇప్పటికీ ఆ బురిడీ మోసాల్లో సామాన్య ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు.మోసలకు నిలయంగా మారిన చింతపల్లి మండలం.పూటకో మోసంతో వార్తల్లో నిలుస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపం కుట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది.

కుర్చీలు, ప్యాడ్స్ వాటర్ ట్యాంకు పంపిణీ చేసిన శ్రీనివాస్ గార్గె !

ప్రజా జ్యోతి ఆర్ సి మార్చ్ 24 బాన్సువాడ. భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో గల తాత్కాలిక గ్రంథాలయంలో విద్యార్థుల కోసం కూల్ వాటర్ ట్యాంక్ మరియు చదువుకోవడానికి అనుకూలంగా ఉండే 20 కుర్చీలు మరియు 20 ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమున్న ముందుండి ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది మరియు గత ప్రభుత్వంలోనే నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం కొరకు మరియు మౌలిక వసతుల కొరకు 60 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ నిధులను సద్వినియోగపరచుకోలేదని ఇప్పటికైనా అధికారులు ఆ నిధుల విడుదల గురించి ప్రయత్నం చేసి విద్యార్థులకు నూతన గ్రంథాలయాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తుప్తి శివప్రసాద్, సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి, అర్సపల్లి సాయిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ దావుగారి డాకయ్య, మాజీ మండల అధ్యక్షులు ముత్యాల సాయిబాబా, బీర్కూరు మండల అధ్యక్షులు హాయ్ కిరణ్, రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి బోడ లక్ష్మణ్, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాంపల్లి శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు.

గురువుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే షిండే

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 24 బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు కీఎఎ శే నాల్చర్ శ్రీహరి 8 వ వర్ధంతి జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తన గురువుకి స్వర్గీయులు శ్రీహరి సమాధి వద్ద పూలతో నివాళ్లు హార్పించారు. ఈ కార్యక్రమం లో కీఎఎ శేఎఎ శ్రీహరి కుమారులు మాజీ జెడ్పటీసీ నాల్చర్ రాజు, సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలు, గోల్డ్ షాప్ శ్రీనివాస్ , బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నాల్చర్ శ్రీనివాస్, నాల్చర్ అనిల్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ రాజు, సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్ రావు బసవరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ అరుణ్ ,టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం

నాగిరెడ్డిపేట్,మార్చి24(ప్రజాజ్యోతి): ప్రజలతో మమేకం అయి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటేనే సమాజంలో ఎవరికైనా ప్రత్యేకంగా వ్యక్తిగత గుర్తింపు వస్తుందని డివిజనల్ పంచాయితీ అధికారి సురేందర్ అన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకొనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ సేవా పథకంను శ్రీకారం చుట్టిందన్నారు. జాతీయ సేవా పథకంను (ఎన్ఎస్ఎస్) ప్రవేశపెట్టి 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో చివరి సంవత్సరం 127 మంది విద్యార్థులుచే మండలంలోని పోచారం గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ నివారణపై అవగాహనా,లింగాకర్షణ బుట్టలు,మట్టినమూనా సేకరణ,ఉన్నత విద్యపై అవగాహనా,ఉచిత వైద్య శిబిరం లాంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులను పలువురు అభినందించారు. ఇక ముందు కూడా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పోచారం గ్రామా మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ భారతావనిని అర్థం చేసుకోవటానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, స్వచ్ఛ భారత్, హరిత హారం, ప్రత్యేక వైద్య శిబిరం, గ్రామ సర్వే వంటి కార్యక్రమాలు విద్యార్థులు చేపట్టటం అభినందనీయం అన్నారు. అనంతరం గ్రామా మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శివాని,డాక్టర్ ఉపేందర్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి తిరుపతి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 24. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల విజ్ఞాపనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ రోజు పలు సమస్యలపై (131) అర్జీలు రావడం జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీల పెండెన్సీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 20,370 అర్జీలు రాగా, ఆయా అధికారులు పరిశీలించి 19,567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని,803 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ధరణీ దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లు, ఆర్డీఓ లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క అవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ లు విచారణ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కామారెడ్డి చే జారీ చేయబడినది.

ముత్యంపేటలో ఎమ్మెల్యే సహకారంతో సీసీరోడ్డు పనుల ప్రారంభం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 24. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టిన సుమారు 15 లక్షల విలువైన సిసి రోడ్ పనులను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సహకారంతో ఆయన ఆదేశాల మేరకు సోమవారం భూమి పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదివాసీ కార్పోరేటర్ సుజాతను అవమానపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే సుధీర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

– ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్ నాయక్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 24. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదివాసి కార్పొరేటర్ అయిన సుజాత ను అవమానం చేసే పద్ధతిలో మాట్లాడి సుజాతను అవమానపరిచినందుకు ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడినందుకు వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టపరంగా , రాజ్యాంగబద్ధంగా, సుధీర్ రెడ్డి చేసిన తప్పులకు వ్యతిరేకంగా అన్ని రకాలుగా కొట్లాడుతామని సుజాత కుటుంబానికి అండగా నిలబడతామన్నారు. ఒకవైపు రాజ్యాంగపరంగా కొట్లాడుతూనే రెండోవైపు సుధీర్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తామని స్పష్టం చేశారు. సుధీర్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడన్నారు. కుల అహంభావంతో, స్త్రీల పట్ల చులకన భావంతో, మగ దురహంకారంతో వ్యవహరిస్తున్నటువంటి వ్యక్తి చట్టసభల్లో ఉండడానికి అర్హుడు కాదని , వెంటనే అతన్ని చట్టసభలను తొలగించాలని , సుధీర్ రెడ్డి కి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, రాజ్యాంగ మీద ఆయన చేసిన ప్రమాణానికి ఆయన కట్టుబడి లేడని తెలియజేశారు. ఎల్బీనగర్ ప్రజలు, రాష్ట్ర గిరిజనులు ఈ సంఘటన పట్ల స్పందించి సుజాత కుటుంబానికి ఆదివాసీ గిరిజన బంజారా లంబాడా సంఘంలు సుజాత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని తెలియజేశారు. గిరిజన బంజారా జాతి సుజాత కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా నిలబడతామన్నారు. త్వరలోనే జాతీయ ఎస్టీ కమిషన్ కు ఢిల్లీకి వెళ్లి కలుస్తామని అన్ని రాజ్యాంగబద్ధ సంస్థల్లో సుధీర్ రెడ్డికి వ్యతిరేకంగా కంప్లీట్ చేసి న్యాయాన్ని పొందుతామని ఆదివాసీ లంబాడా బంజారా గిరిజన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బానోత్ గణేష్ నాయక్, బద్రి నాయక్, లాలూ నాయక్, సతీష్ నాయక్, మాన్య నాయక్, గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే వారిపై కఠిన కేసులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 24. కామారెడ్డి జిల్లాలో ఐపీఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభమైన క్రికెట్ జట్లపై బెట్టింగులకు పాల్పడితే కఠినమైన చర్యలతో పాటు,కేసులు నమోదు చేస్తామని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఐపీఎల్ క్రికెట్ పోటీలను కేవలం వారి ప్రతిభను గుర్తించేందుకే చూడాలని వారిపై బెట్టింగులు పెట్టవద్దని ఆయన తెలిపారు. ఇప్పటికే చాలామంది యువత మోసపోవడంతో పాటు తన ప్రాణాలను తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా యువత తల్లిదండ్రులు పిల్లలు బెట్టింగ్లకు పాల్పడే వారి కదలికలను గమనించాలని ఆయన సూచించారు. కష్టించి సంపాదించిన తన సొమ్మును బెట్టింగుల రూపంలో పోగొట్టుకోవడంతోపాటు తర్వాత యువత ఆత్మహత్యలకు పాల్పడిన విషయాలను గుర్తు చేశారు. అలాంటి యువతను కుటుంబ సభ్యులు గుర్తించి వారిని ముందే కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. యువత తన బంగారు భవిష్యత్తును బెట్టింగ్లకు పాల్పడి మోసపోవద్దని వారికి పిలుపునిచ్చారు. బెట్టింగులు పాల్పడే వారిపై స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వారి పేర్లను బయటకు తెలియకుండా గోపియంగా ఉంచుతామని అన్నారు.

సలాబత్పూర్ హనుమాన్ మందిర్ పాలకమండలి నియామకం

చైర్మన్‌గా రామ్ పటేల్

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 24 ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రఖ్యాత గాంచిన మూడు రాష్ట్రాల సరిహద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ హనుమాన్ మందిర్ దేవాదాయ ధర్మాదాయశాఖ పాలక మండలి నూతన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్ గా రామ్ పటేల్ పెద్ద షక్కర్గ ఎంపిక అయ్యారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన పాలకమండలి కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి. రామ్ పటేల్ లింగప్ప పటేల్ పెద్ద షక్కర్గ,ఉప్కల్వర్ శ్రీనివాస్ శంకర్ ,తోట వార్ నాగనాథ్ ఇరవంత్ రావు,ఇంగులే కుశాల్ రావు, రామారావు,పటేల్ పండరి,పటేల్ నారాయణ,కాకాని కైలాష్ సత్యనారాయణ,శ్రీమతి రామస్వామి, లక్ష్మీబాయి,రామస్వామి, మారుతి,ఈ విధంగా మారుతి మందిర్ సలాబత్పూర్ నూతన పాలకమండలిగా ఎంపిక చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 24. దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిరికొండ శంకర్ తండ్రి ఆదివారం రోజున స్వర్గస్తులైనందున సోమవారం కామారెడ్డి మాజీ శాసనసభ్యులు,మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అంబారిపేట గ్రామంలోని శంకర్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ సలీం, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు రాజేందర్, దోమకొండ మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్,దోమకొండ పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి,నాయకులు కానుగంటి నాగరాజు,రవి తదితరులు ఉన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 24 తమ సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు హైదారాబాద్ కు బయలుదేరిన ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చెయ్యడం సరైంది కాదని సి ఐ టి యు జిల్లా కమిటి సభ్యుడు సురేష్ గొండ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదారాబాద్ లోని కోటిలో గల కమిసినర్ కార్యలయం ముట్టడికి బయలు దేరిన ఆశ కార్యకర్తలను అరెస్టు చెయ్యడం సరికాదు అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తల న్యాయమైన 18డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హైదారాబాద్ కు బయలుదేరిన ఆశ కార్యకర్తలను అక్రమ అరెస్టులకు పాల్పడకుండా వారి న్యాయమైన 18 డిమాండ్ లను పరిష్కరించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించాలని లేని యెడల ఈ ఉద్యమంను తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజక వర్గంలోనీ బిచ్కుంద, మద్నూర్, పిట్లం మండలాల్లోని ఆశ కార్యకర్తలను అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

భరింగిడిగిలో బోర్ వేయించిన ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు

బీర్కుర్(ప్రజా జ్యోతి) మార్చ్ 24 కామరెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని భరింగిడిగి గ్రామాల్లో బాన్స్ వాడ నియోజకవర్గం బీర్కూర్ మున్నూరు కాపు సంగం కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ వద్ద తన సొంత ఖర్చుతో బోరు వేయించిన ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ బ్యాంక్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి వర్ని మాజీ ఎంపీపీ బధ్య నాయక్ నసుర్లా బాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు పటేల్ , గ్రామ అధ్యక్షులు కోటగిరి గంగోండ, రెంజర్ల అనిల్, లక్కల పల్లి శ్రీనివాస్, సంగం అధ్యక్షులు నల్లీ లక్ష్మాన్, హనుమగొండ, రెంజర్ల రాజు, సురేష్, శివ, అంజయ్య, గుర్ల సుభాష్, బసయ్య,గోపి, తమ్లూర్ రవి,సుధాకర్,గంగాధర్, వర్ని టౌన్ అధ్యక్షులు మొయినుద్దిన్, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అక్రమ మొరం తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

– సీపీఎం కామారెడ్డి జిల్లా కమిటీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 24. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ , కొత్త నరసింహులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో అక్రమ మొరంతవ్వకాల జోరుగా కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు వ్యాపారులతో కలిసిపోయారని విమర్శించారు. స్పందించిన జిల్లా జైంట్ కలెక్టర్ వెంటనే ఆర్డివోలకు ఆదేశాలిస్తూ జిల్లాలో మొరం తవ్వకాలు ఎక్కడెక్కడ జరుగుతున్న తెలుసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల అడుగంటి పోయాయని, అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేస్తూ వ్యాపారాలు నడుపుతున్న వారి పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ప్రధానంగా బిక్నూరు, మాచారెడ్డి, రాజంపేట, బాన్సువాడ, .ఎల్లారెడ్డి, దోమకొండ, మండలాల్లో కళ్ళు ముందు తిరుగుతున్నప్పటికీ చూసి చూడనట్టు అధికారులు ఉంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎల్లారెడ్డి చెరువు కాలువ మరమ్మతులు చేయించండి

– ఆయకట్టు రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

రామారెడ్డి మార్చ్ 24 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం గొల్లపల్లి, రామరెడ్డి గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ ని కలిసిన రైతులు, భూగర్భ జలాలు అడుగంటడంతో, బోర్లు నీళ్ళు పోయాక, చెరువులో నీళ్లు లేకపోవడం వలన చేతి కింద వచ్చిన వరి పంటలు ఎండి పోవడముతో వర్షాలు లేక బోర్లలో నీళ్లు ఎండి పోవడముతో రామరెడ్డి గొల్లపల్లి గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. పూర్వము నుండి సదశివనగర్ మండల పరిధిలో ఉన్న ఎల్లారెడ్డి చెరువు నుండి గొల్లపల్లి రామరెడ్డి గ్రామాల రైతుల పంట పొలాలకు సుమారు 360 ఏక రాలకు చెరువు పార్కము ఆయకట్టు ఉండేది గత 20 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి చెరువు పార్కము లేక కాలువలు చెత్తాచెదారము పుడికతో కుడుక పోవడముతో ఎల్లారెడ్డి చెరువు నీళ్లు రాక ఉన్న బోర్లు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎల్లారెడ్డి చెరువు నీళ్ల కాలువల పూడిక తీసి మాకు పంటలు ఎండిపోకుండా ఈ యొక్క కాలువలు పరిశీలించి న్యాయం చేయాలని కోరిన గొల్లపల్లి, రామరెడ్డి రైతులు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీకు త్వరలోనే అధికారులను పంపించి ఈ యొక్క సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రామరెడ్డి రైతులు పాల మల్లేశ్ జీర్ల కందరి రాజయ్య, కట్లెకుంటా బాలరాజు, నేరాల చిన్న లింబద్రీ, మస్కట్ నారాయణ, కందరి లింగం, ఒద్దే బాలరాజు, మస్కట్ మల్లేశ్, చటార బోయిన రాజయ్య, అటికేల ప్రశాంత్, జీర్ల పెద్ద బయ్యన్న, జీర్ల బలనర్సింలు, ల్యాగల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

చాంద్ ఖాన్ మక్తలో కోటి తలంబ్రాల దీక్ష

రాయపోల్ మార్చి 24 ప్రజా జ్యోతి

శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో

గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా సోమవారం నాడు వర్గల్ మండల్ చాంద్ ఖాన్ మక్త గ్రామంలో భక్తులు గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ రెండోసారి మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి

రాయపోల్హామార్చి 24 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రంలోని బొడ్డు భాస్కర్ గుని ఎల్లం మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతి చెందిన బొడ్డు భాస్కర్ కుటుంబానికి 50 కిలోల బియ్యం గూని ఎల్లం కుటుంబానికి 50 కిలోల బియ్యం రాయపోల్ మండల కాంగ్రెస్

పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి అందజేశారు రాయపోల్ మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం మృతి చెందిన బొడ్డు భాస్కర్ ,గూని ఎల్లం కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్, సత్తు గారి కిష్టారెడ్డి మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గూని ఎల్లం ,బొడ్డు భాస్కర్ అతి చిన్న వయసులో మృతి చెందడం చాలా బాధాకరమని, వారు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రావద్దన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. అతి చిన్న వయసులో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండి వారి పిల్లలను ఆదుకునే విధంగా ఉండాలన్నారు మృతి చెందిన వారికి చిన్న పిల్లలు ఉండడంతో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాపని నరేష్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు నవీన్,మాసాన్ పల్లి కనకయ్య, మాసాన్ పల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్ రావు సహకారంతో సిసి రోడ్ల నిర్మాణం

మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు

తొగుట మార్చ్ 24 (ప్రజా జ్యోతి): మండలంలోని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో మండలంలోని వెంకట్రావు పేట %చీ=జు+హా% లో మంజూరైన పది లక్షల సిసి రోడ్డు పనులను గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించడం

జరిగింది. ఎంపీ సహకారంతో ఇకముందు కూడా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి కత్తుల రమేష్ నంట స్వామి రెడ్డి స్వామి గౌడ్ కార్యదర్శి రవికుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ డి పెంటోజి కత్తుల నరేష్ పిట్ల వెంకటి శివయ్య మురళి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆశా కార్యకర్తల డిమాండ్

తొగుట మార్చ్ 24(ప్రజా జ్యోతి): సోమవారం సిఐటియు ఆధ్వ ర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరు తూ హైదరాబాదులోని వైద్య ఆరోగ్యశాఖ కమిష నరేట్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తల ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించ కుండా ఆశా కార్యకర్తలు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. తమ న్యాయమై న డిమాండ్ పిక్సిడ్ వేతనం రూ. 18 వేలు అందిం చాలని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిం చాలని కోరారు. ఆశా లను అరెస్టులు చేసి ఉద్య మాన్ని ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్. శారద, వడ్డే వినోద, కే. యాదమ్మ, జే. పద్మ, పుష్పలత, జె. భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఆశ వర్కర్లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

రాయపోల్ మార్చి 24 ప్రజా జ్యోతి

హౌరాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా కార్యకర్తలు సమయత్తమవుతున్న తరుణంలో ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆశా కార్యకర్తల యూనియన్ రాయపోల్ మండల అధ్యక్షులు సుజాత, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బాలమణి అన్నారు. సోమవారం కమిషనర్ కార్యాలయం ముట్టడిని అడ్డుకోవడానికి ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి రాయపోల్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలి. అర్హతలను బట్టి పదోన్నతి కల్పించాలని అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసమే వైద్య ఆరోగ్య శఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం కనీసం నిరసన వ్యక్తం చేసే హక్కును కూడా కాలరాస్తూ ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శ్రమకు తగ్గ వేతనం

కల్పించాలనిహామీని ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, రజిత,హౌవిత, లక్ష్మి, యాదమ్మ, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్.

మనోహరాబాద్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి)

మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన జన్మదిన వేడుకలను

పార్టీ రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాకల్, బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆదివారం, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాట యోధుడిగా ముందుండి పోరాటం చేసిన వ్యక్తి ఎంపీ రఘునందన్ రావు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రఘునందన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు వర్గంటి మురళి,ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ సాదు సత్య నారాయణ, కళ్ళ కల్ నాయకులు కొత్తూరు మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవే లక్ష్యంగా సేహగల్ ఫౌండేషన్

– సేహాగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ

–పత్తి కుంట చెరువు ఆయ కట్టు రైతులు హర్షం

వెల్దుర్తి (ప్రజా జ్యోతి), మార్చి 24:

వెల్దుర్తి మండలం దామరంచ గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పత్తి చెరువుపునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. చెరువులలో పేరుకుపోయిన మట్టి, పూడికను తీసి రైతుల పొలాల్లోకి తరలిస్తున్నారు. నల్ల మట్టి రైతుల పొలాలకు తరలించడం ద్వారా భూసారం పెరిగి రైతుకు లాభం చేకూరుతుందని, మరోవైపు మట్టిని రోడ్డు నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు. అటు చెరువుల పునరుద్ధరణ ఇటు, రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. మరోవైపు చెరువుల పునరుద్ధరణలో భాగంగా కట్ట వెడల్పు పనులను చేపట్టారు. రైతుల పంటల రక్షణ కోసం చర్యలు చేపడుతున్నట్టు వారు తెలిపారు. చెరువులో 20వేల మిలియన్ లీటర్ల నీటి సామర్థ్యానికి పెంపొందిస్తున్నట్టు సేవగల్ ఫౌండేషన్ అధికారులు తెలిపార. పత్తి కుంట చెరువు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని ఆయకట్టు రైతులను సంప్రదించగా, ముఖ్యంగా పత్తికుంట చెరువు పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టిన సేవాగల్ ఫౌండేషన్ సంస్థకు మా దామరంచ గ్రామం తరపున వారికి కృతజ్ఞతలు తిరుగుతున్నామన్నారు. రైతులం ఎంతో సంతోషిస్తున్నామని గతంలో వర్షాకాలంలోనే పత్తి కుంట చెరువులో నీరును చూసే వారమని, సేవాగల్ ఫౌండేషన్ చేస్తున్నటువంటి చెరువు పనుల తో రానున్న వర్షాకాలంలో చెరువులో నీరు నిండితే చెరువులో పడినటువంటి వర్షపు నీరు వృధా కాకుండా చెరువు చుట్టూ నీరు ఎక్కడ పోకుండా చెరువు కట్టకు తగినటువంటి సామర్థ్యాన్ని రోడ్డు వేసి నీటిని వృధా కాకుండా పనులను చేపడుతున్నారని వారు తెలియజేశారు. సేవగల్ ఫౌండేషన్ రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులను తెలుసుకొని ఇలాంటి కార్యక్రమాన్ని మొదలు పెట్టారని, మా గ్రామంలో జరుగుతున్నటువంటి చెరువు కట్ట పునరుద్ధరణ

కార్యక్రమాన్ని మండలంలోని చెరువు ఆయకట్ట సమీపంలో ఉన్నటువంటి రైతులు కూడా వారిని సంప్రదించి మీ యొక్క సమస్యలను తీర్చుకోవాలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

ప్రజావాణికి 85 దరఖాస్తులు

అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)మార్చి 24:

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికేప్రజావాణి కార్యక్రమం

నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోహౌ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించా లని సూచించారు. ధరణి సమస్యలు- 30, పెన్షన్-03, ఇందిరమ్మ ఇల్లు-03, ఉద్యోగ ఉపాధి పై-02, ఇతరసమస్యలు-47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మెదక్ ఎంపీ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి మార్చి 24 ప్రజాజ్యోతి

మెదక్ ఎంపీ మాదవనేని రఘునందన్ రావు గారి జన్మదిన వేడుకలు ఆదివారం సంగారెడ్డిలో బారీ ఎత్తున నిర్వహించారు. మెదక ఎంపికి భారీ గజమాల వేసి శాలువాలు కప్పి కేక్ తినబెట్టిన కార్యకర్తలు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారు తన పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ లకు అసెంబ్లీకి ఒకటి చొప్పున అంబులెన్స్ లు తన సొంత నిధులతో అందజేశారు. ప్రజల ఆసుపత్రికి వెళ్లాడంటే ఉన్న ఒక్క అంబులెన్స్ ఇతర వారు తీసుకెళ్తున్నారని మెరుగైన వైద్యం అందాలంటే తన పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ చొప్పున ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి రెడ్డి అనంతరావు కులకర్ణి కొండాపురం జగన్ దేశ్ పాండే రాములు రవి నవీన్ చందాపురం దేవేందర్ పవన్ ముదిరాజ్ బిజెపి కార్యకర్తలు అభిమానులు పొల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రజక సంఘం

జగదేవ్ పూర్ : మార్చి 24(ప్రజాజ్యోతి)

మండల కేంద్రమైన జగదేవ్ పూర్ గ్రామానికి చెందిన రాచకొండ బుచ్చమ్మ (73) అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి

5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ మండల రజక సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి మండలంలోని రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రజకుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఆర్థికంగా సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల రజక సంఘం నాయకుల సహాయ సహకారాలతో వివిధ సామాజిక కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ బాల్ నరసయ్య అక్కారం నర్సింలు రాచమల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

చందాపూర్ లో ఎస్.ఆర్.ఈజీ.ఎస్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తోగుట మార్చ్24 (ప్రజా జ్యోతి):

మండలంలోని చందాపూర్ గ్రామంలో రూ10.లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులు

ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చెరుకు శ్రీనివాసరెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు పది లక్షలు మంజూరు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి.చందా సత్తయ్య.మాజీ సర్పంచ్ బెజగామ కిష్టయ్య. తాజా మాజీ ఉపసర్పంచ్ తుప్పతి రామచంద్రం. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆత్మకూరి రాజు కృష్ణ.స్వామి.యువ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రమాదకరంగా మారిన రోడ్లతో గ్రామస్థుల ఇబ్బందులు

పలువురు వాహనదారులకు గాయాలు

జహీరాబాద్, మార్చ్ 24(ప్రజా జ్యోతి న్యూస్)

ఝారసంగం నుండి మేదపల్లి మరియు ఈదులపల్లి మీదుగా నేరుగా జాతీయ రహదారి 65 దిగ్వల్ వరకు రహదారి పరిస్థితి దీనస్థితిలో ఉంది. దశాబ్ద కాలం



నుండి అధికారులను నాయకులను అడిగిన ఎలాంటి ప్రయో జనం లేకుండా పోయింది. ఝారసంగం మరియు మేదపల్లి మధ్యలో పరిస్థితి మరి దారుణంగా ఉందని రోడ్ల పై గుంతలు పడి ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నాయకులు పట్టించుకోక పోవటంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాత్రి వేళలో గుంతలు కనిపించక పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ రోడ్ల పై వెళ్లే వాహనాలు సైతం పాడవుతున్నాయి. దయచేసి ఉన్నతాధి కారులు నాయకులు స్పందించి వెంటనే రోడ్లను నిర్మాణం చేయాలని కోరుకుంటున్నాం అని స్థానిక యువ నాయకులు అభిలాష్ రెడ్డి అన్నారు.

మైనారిటీల కోసం తోఫా మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

మైనార్టీలకు మోసం కాంగ్రెస్ ప్రభుత్వం

టిఆర్ఎస్ యువ నాయకుడు షేక్ సోహెల్

జహీరాబాద్, మార్చ్ 24(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మండల ఝరాసంగం టిఆర్ఎస్ యువ నాయకుడు షేక్ సోహెల్ మాట్లాడుతూ... మైనారిటీల కోసం తోఫా మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా ఒక మైనారిటీకి మంత్రి పదవి లేకపోవడం చాలా బాధాకరం మీకు మైనారిటీల ఓట్లు కావాలి కానీ మైనారిటీల మంత్రి పదవి వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ మైనార్టీలకు తోహ ఇచ్చారు. మరియు మంత్రి పదవి కూడా ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి మైనారిటీ అవసరం లేదా అని మీ యువ నాయకుడు షేక్ సోహెల్ ప్రశ్నిస్తున్నారు.

ప్రైవేటు ఫ్లాట్లలో సిసి రోడ్డు నిర్మాణం

• ప్రజావాణిలో ఫిర్యాదు

తాండూర్ మార్చి 24 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ శివారులోని కోకట్ రెవెన్యూ భూమి 27,29,31 సర్వే నంబర్లలోని వ్యవసాయ పొలాలలో చేపట్టిన అక్రమ వెంచర్లలో ప్రభుత్వ ధనం రూ 60 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేశారంటూ సాయిపూర్ కు చెందిన శ్రీశైలం అనే వ్యక్తి సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 27, 29, 31 లో వ్యవసాయ పొలంలో చేపట్టిన అక్రమ లేఔట్లు (ప్లాట్ల)లో ఎన్ ఆర్ ఇజిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డు నిర్మిస్తున్నారంటూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇటీ రోడ్డు నిర్మాణంపై పూర్తి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

రాయికోడ్ మార్చి 24 (ప్రజాజ్యోతి) : వ్యక్తి అదృశ్యమైన సంఘటన రాయికోడ్ మండల రామోజీ పల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై నారాయణ కథనం మేరకు.. గొల్ల అంజయ్య తండ్రి హనుమయ్య (62) కు కొన్ని సంవత్సరాల నుంచి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో అప్పుడప్పుడు ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయి తిరిగి వచ్చేవాడు. వారి బంధువైన నల్లంపల్లి గ్రామం మాణయ్య ఇంటి వద్ద నుండి ఈనెల 16న సాయంత్రం నాలుగు గంటలకు వెళ్లిపోయాడని తెలిసింది. చుట్టుపక్కల మరియు బంధువుల వద్ద వెతికిన ఫలితం లేకపోయింది. వారి కొడుకు రాములు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

శేరిలింగంపల్లి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి, చందానగర్ యూసఫ్ గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కాగా మొత్తం 25 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 15, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 4, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 2 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 4 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఆయా జోనల్ విభాగాల అధికారులు కూడ ప్రజావాణిలో పాల్గొనారు.

ఘనంగా మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి): సోమవారం మిర్యాల రాఘవ రావు జన్మదిన సందర్భంగా అనేకమంది ఆయన ఇంటికి విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రముఖులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సోమదాసు సత్యనారాయణ రెడ్డి, నరేందర్, విష్ణుమూర్తి, త్రినాథ రావు, దాసరి రంగారావు, అందే శ్రీరామ్ మూర్తి, సత్తిబాబు, నూకల మల్లేశ్వరరావు,ఆవుల రంగబాబు, తిరుమల రావు, అప్పారావు,సుబ్బారావు, ఎదురుల అభిమానులు పాల్గొనడం జరిగింది. మిరియాల రాఘవరావు జన్మదిన సందర్భంగా పుచ్చకాయ జ్యూస్ పంపిణీ ఆయన జన్మదిన వేడుకను అభిమానులు చందానగర్ బస్ స్టాప్ వద్ద 2000 మందికి పుచ్చకాయ జ్యూస్ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా చందానగర్ ఎస్సై ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు మాట్లాడుతూ... నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి ప్రజలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డితో సమావేశం"

కుత్బుల్లాపూర్ మార్చ్ 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు,రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్,రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ భరత్ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు.

డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం - వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చ్ 24 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు డివిజన్ పరిధిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ 5%శినీ% ఫేస్ అపార్ట్మెంట్ నందు పర్యటించి,స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ దృష్టికి వచ్చే మౌళికవసతుల సమస్యలను పరిష్కారం చూపుతామని,మౌలిక సదుపాయాల కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు వి.జగదీశ్వర గౌడ్. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్ నందు తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి మేనేజర్ శ్రీధర్,స్థానిక ప్రజలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం కాలనీ చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూర్తి,చిన్న బాబు,కోటేశ్వరరావు, అశోక్,జితేందర్ సింగ్,మహిళలు జ్యోతి రెడ్డి,సత్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి కల్పించుకుని ఆర్థికంగా ఎదగాలి

అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ అడ్వైజర్ లయ కాలంశెట్టి

అబ్దుల్లాపూర్మెట్ మార్చి 24 (ప్రజా జ్యోతి) : ప్రతి మహిళ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించి మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని, మహిళలు స్వయం ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని ఇంద్రప్రస్థ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమెన్ వింగ్ అడ్వైజర్ లయ కాలం శెట్టి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను లయ కాలం శెట్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డే లాంగ్ ఎగ్జిబిషన్, కల్చరల్ ప్రోగ్రామ్స్, గేమ్స్, ఫెలిసిటేషన్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ సీనియర్ సిటిజన్స్ 22 మంది మహిళలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయ.కాలం శెట్టి మాట్లాడుతూ తమ కాలనీతో పాటు పరిసర కాలనీలో చిరు వ్యాపారాలు నిర్వహించే మహిళలను ఏకతాటి పైకి తీసుకువచ్చి వారి వ్యాపారంలో మరింతగా రాణించి వృద్ధిలోకి వచ్చి వారి కుటుంబానికి ఆర్థికంగా చేయూత అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళలతో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేసి వ్యాపారంలో మెలకువలపై వారికి అవగాహన కల్పించేలా ప్రయత్నించడం జరిగిందన్నారు. ఇంద్రప్రస్థ కాలనీలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల గర్వంగా ఉందన్నారు.మొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మహిళలు ఎంతో ఓపికతో తమ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సమిష్టి కృషితోనే ఈ కార్యక్రమం విజయవంతం అయిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ అరుణ మన్కోటియ,జిల్లా కౌన్సిల్ మెంబర్ కవితా రెడ్డి లు లయ కాలం శెట్టిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేందర్ రెడ్డి, చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్,బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదిపూడి గాయత్రి,మహిళా వింగ్ ప్రెసిడెంట్ రోహిణి రాజగోపాల్, జనరల్ సెక్రెటరీ కాలంశెట్టి హరిబాబు,వైస్ ప్రెసిడెంట్ బి.వరకుమార్, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి విచ్చేసిన సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

• దరువు అంజన్న • పేద విద్యార్థులకు సైకిల్ల పంపిణి

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(ప్రజా జ్యోతి) : సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు, చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు, అమెరికా లొ ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు, విద్యలో ముందంజలో రాణిస్తున్న రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు, ఈ కార్యక్రమంలొ ఉపాధ్యయులు రమాదేవి, రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజు కు రూ.60,000/-, జి. లక్ష్మిమ్మ కు రూ. 35,000/-ల చెక్కులు అందజేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు..ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేర్ ఫుట్వేర్ ప్రారంభోత్సవం

కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి : ఎల్బీనగర్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో ఎన్జీవోస్ నూతనంగా ఏర్పడిన రేర్ ఫుట్వేర్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ డిజిటల్ యుగంలో పాదరక్షకులు అనేది ఒక ఫ్యాషన్ గా మారిపోయిందని పాదరక్షలు చక్కటి అలంకరణగా ఉపయోగపడే నాణ్యత గల పాదరక్షకులు ఈ రేర్ షో రూమ్ లో సకుటుంబంగా వచ్చి కొనుగోలు చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. ఫుట్వేర్ షాపింగ్లో కొత్త మైలురాయిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా అన్నారు. కస్టమర్లు అందరికీ ఒకే చోట కొనగలిగే వైవిధ్యం, శైలి మరియు సౌకర్యాన్ని పొందగలిగే ఫుట్వేర్ షాపింగ్ ఏదైనా ఉన్నదంటే అది రేర్ షాపింగ్ మాల్ అని అన్నారు ఈ కార్యక్రమంలో రేర్ యాజమాన్యం మాట్లాడుతూ మా దగ్గర వందల రకాల డిజైన్లతో కూడిన పాదరక్షకులు ఉన్నాయని ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా అందుబాటులో తీసుకువచ్చామని అన్ని తరగతుల కుటుంబాలు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కిషోర్ సంధ్య తేజ పవన్ మరియు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి రామ్ రెడ్డి మోహన్ రెడ్డి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలయం అభివృద్ధి సంపూర్ణ సహకారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు/మార్చ్ 24 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవస్థానం నవహ్నిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాలకవర్గం, దేవస్థానం పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజారులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాలంలో దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందజేశానని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, షేక్ హుస్సేన్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు

• నేడు ఆలయంలో వద్ద కొబ్బరికాయల వేలం పాట
• నిబంధనలకు లోబడి వేలంపాటలో పాల్గొనాలి
• దేవాలయ శాఖ ఈఓ శేఖర్ గౌడ్

తాండూరు మార్చి 24ప్రజా జ్యోతి : ఈనెల 30 ఉగాది పండుగ నుండి ప్రారంభం కానున్న తాండూరు శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజు ఆలయం వద్ద టెంకాయల విక్రయానికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, దేవదాయ శాఖ ఈఓ శేఖర్ గౌడ్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అధికారి(ఈఓ)శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి యేడాది నిర్వహించే శ్రీ బావిగీభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో కొబ్బరికాయలు విక్రయించేందుకు వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. జాతర ఉత్సవాలు ముగిసే వరకు కొబ్బరికాయలను విక్రయించేందుకు ఆసక్తిగల వ్యక్తులు బుధవారం ఉదయం 11 గంటలకు దేవదాయ శాఖ అనుమతితో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాల్సిందిగా కోరారు ఇట్టి వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించుకున్న వ్యాపారులు వేలంపాట ప్రారంభానికి ముందు రూ.5వేల రూపాయలు చెల్లించి పాల్గొనాలని కోరారు. వేలం పాటలో అత్యధికంగా పాడి వేలంలో కొబ్బరికాయల విక్రయాన్ని దక్కించుకున్న వారు అంతే మొత్తంలో 50శాతం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. మిగతా 50శాతం డబ్బులు చెల్లింపునాకు ఏడు రోజుల గుడువు ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి వేలం పాటను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

అంగన్వాడీ సెంటర్లోని దిమ్మే కూలి నాలుగేళ్ల బాలుడు మృతి

పరిగి, మార్చి 24 (ప్రజాజ్యోతి) : అంగన్వాడీ సెంటర్లో చదువుకునేందుకు వెళ్లిన నాలుగేళ్ల బాలుడు పై అంగన్వాడీ ఆవరణలో వున్న దిమ్మే మీద పడి మృతిచెందాడు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన విస్లావత్ లక్ష్మణ్ కోమల్ దంపతుల కుమారుడైన విస్లావత్ సాయి (4) అంగన్వాడీ సెంటర్ కు చదువుకునేందుకు వెళ్ళేవాడు. యథావిధిగా సోమవారం ఉదయం అంగన్వాడీ సెంటర్ కు వెళ్ళాగా ఆవరణలో వున్న ఉపాధి హామీ కూలీల సమాచార దిమ్మే కూలి సాయి మీద పడడంతో బాలుడికి తీవ్ర గాయాలు అవ్వడంతో సమాచారము అందుకున్న తల్లిదండ్రులు బాలుడిని వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని వచ్చారు. వైద్యులు బాలుడిని పరిశీలించి ఆసుపత్రి కి చేరుకొనే లోపే బాలుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. అభం శుభం తెలియని పసివాడి మరణించడంతో తలిదండ్రులు బాధతో గుండెలు బాదు కున్నారు.అంగన్వాడీ సెంటర్ వున్న ఉపాధి హామీ కూలిల సమాచార దిమ్మె ప్రమాదకరంగా ఉందని కొంతకాలంగా గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి అప్పటి సర్పంచి దృష్టికి తీసుకు వచ్చిన పట్టించుకోలేదని పలువురు వఆవేదన వ్యక్తం చేశారు

ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోతున్న పసిపిల్లల ప్రాణాలు

• మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, మార్చి 24 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండలం అల్లాపూర్ తండాకు చెందిన విస్లావత్ లక్ష్మణ్, కోమల్ దంపతుల కుమారుడు సాయి (4) సోమవారం అంగన్వాడి భవనంకు ఉన్న శిలాఫలకం కూలి మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పరిగి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వలన నిండు ప్రాణం పోయిందని, ఈ సంఘటనపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడవద్దని అన్నారు. మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

• ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 24(ప్రజా జ్యోతి) : ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 116 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్, భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్(రెవిన్యూ,) (స్తానిక సంస్థలు) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,మార్చి 24, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.
రైతులు అధైర్య పడవద్దు అని,అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన వెను వెంటనే జిల్లా,మండల స్థాయి వ్యవసాయ అధికారులు,రైతు

నాయకులతో మాట్లాడాను అని పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగింది అని, రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ,4 ఎకరాలకు రైతు భరోసా అమలు చేయడం జరిగిందని,లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ అతి త్వరలో పూర్తి అవుతుందని గత ప్రభుత్వ హయంలో నిధుల కొరతతో కొంత ఆలస్యం అయిందని అన్నారు,కౌలు రైతులు,రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉ ందని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట నాయకులు ముస్కు ఎల్లారెడ్డి,గడ్డం నారాయణ రెడ్డి,నక్కల రవీందర్ రెడ్డి, ఏవో తిరుపతి, ఏఈవో హరీష్,రైతులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాలలో గ్రామాలలో నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల అర్బన్,మార్చ్ 24, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.జగిత్యాల రూరల్ తక్కళ్ళపల్లి సోమన్ పల్లె,సంఘం పల్లె,హబ్సిపూర్ గ్రామాలలో అకాల వర్షాలతో

కుప్పకూలిన మక్క పెరండ్లను పరిశీలించారు రైతులను జరిగిన పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి మాట్లాడారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన ఆర్ఎంపి, పి.ఎం.పి నూతన కార్యవర్గ సభ్యులు

రాయికల్ మండలం, మార్చి24 (ప్రజా జ్యోతి న్యూస్)
రాయికల్ మండల ఆర్ ఏం పీ, పీ ఏం పీ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించి శు భాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్

కుమార్ . రాయికల్ మండలం లో ఆర్ఏంపీ, పీఏంపీ సంఘం భవనానికి నిదులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల కేటాయింపు కు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఏంపీ ,పీ ఏం పీ రాయికల్ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం, ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి ఎండి సమీర్, గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్, మహేంద్ర బాబు, ప్రవీణ్ ,సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్ మోర, ఆర్.ఎం.పి పి.ఎం.పి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన ఆర్.ఎం.పి పి.ఎం.పి ఫోరమ్ అధ్యక్షులు

రాయికల్ మండలం, మార్చి24 (ప్రజా జ్యోతి న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రాయికల్ మండలం ఆర్.ఎం.పి , పిఎంపి ఫోరమ్ అధ్యక్షుడు చెలిమెల మల్లేశం , గౌరవ అధ్యక్షులు కె. శ్రీనివాస్ కార్యదర్శి రొట్టె శ్రీధర్ , కోశాధికారి సమీర్ మరియు నూతన కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు...
కరోన సమయంలో గ్రామాలలో ప్రాథమిక చికిత్స లో కీలక పాత్ర పోషించింది ఆర్ఎంపి , పి.ఎం.పి లు అని అన్నారు.
గతంలో ఆర్.ఎం.పి , పి.ఎం.పి లకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో వీరిని గుర్తించి ట్రేనింగ్ ఇచ్చారు అని అన్నారు.
ఆర్.ఎం.పి , పి.ఎం.పి సమస్యలపై ఇటీవల శాసన మండలి సమావేశంలో మాట్లాడాను అని అన్నారు.
మీ సమస్యల పరిష్కారానికి నా సహకారం ఉంటుంది అని అన్నారు.

శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

జగిత్యాల టౌన్,మార్చి 24, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ లో గల శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ చిన్నతనంలోనే గ్రాడ్యుయేషన్ నిర్వహిస్తే మున్ముందు చదువులో ఇంకా ముందుకు వెళ్తారని ఈ గ్రాడ్యుయేషన్ ను నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ లో భాగంగా యూకేజీ విద్యార్థినీ విద్యార్థుల యొక్క విద్యా సంవత్సరం సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది ప్రి ప్రైమరీ విద్యా విధానంలో భాగంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ,మూడు సంవత్సరాల విద్య విద్యా విధానం పూర్తి కాబోయే సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల యొక్క సాంస్కృతి కార్యక్రమాలు, ఉపన్యాసాలు, పలువురుని ఆకట్టుకున్నాయి తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, నిహారిక,దివ్య, మల్లీశ్వరి, మైధిలి, ఫిరోజ్, శిరీష మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాస్త్ర వేత్తగా ఒక రోజు

జగిత్యాల టౌన్,మార్చి 24,(ప్రజాజ్యోతి)
విద్యార్థులను బాలశాస్త్రవేత్తలుగా ప్రోత్స హించేందుకు విద్యాశాఖ వివిధ పథ కాలను, కార్యక్రమాలను అమలు చేస్తోంది. కేంద్ర పాఠశాల విద్యా శాఖ ఆదేశాల మేరకు 'ఒకరోజు శాస్త్రవేత్తగా' అనే వినూత్న కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమాన్ని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లో నిర్వహించాలని విద్యాశాఖాధికారి శ్రీ కె రాము సూచించారు.
ం-ఇవీ సూచనలు
ఈ కార్యక్రమ నిర్వహణపై ఎసీసీఈఆర్టీ చేసిన సూచనల ప్రకారం.అవకాశం ఉంటే ఏదైనా పరిశోధన ప్రయోగశాలను లేదా ప్లానిటో రియంకు విద్యార్థులను తీసుకెళ్లవచ్చు.విద్యార్థులు తమ సందర్శనలో ఒకరోజంతా నిపుణులు, శాస్త్రవేత్తలతో గడిపి వారు ప్రయోగశాలల్లో ప్రయోగాలను ఎలా చేస్తున్నారో పరిశీలించ వచ్చు.ఆ సంస్థల పనితీరును చూడవచ్చు.విద్యార్థులు శాస్త్రవేత్తలు, పరిశోధకులను ప్రత్య క్షంగా లేదా వర్చువల్ విధానంలోనూ వారితో మాట్లాడవచ్చు. పాఠశాలలు ఈ కార్యక్రమ

సందర్భంగా క్విజ్, డిబేట్, పోస్టర్ల తయారీ, సైన్స్ నమూనాల తయారీ తదితర పోటీలను నిర్వ హించాలి. సైన్స్ విద్య రంగానికి సంబంధించి పనిచేసే స్వచ్ఛంద సంస్థల సహకారంతో సైన్స్ కార్యకలాపాలపై ప్రత్యక్ష అనుభవాలను పొందవచ్చు. కార్యక్రమాల నిర్వాణకు సంబంధించిన నివేదికలను ప్రధానోపాధ్యాయులు ప్రధానాచార్యులు ఏప్రిల్ 5వ తేదీ లోగా సంబంధిత వెబ్సైట్లలో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు, ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ ను సంప్రదించగలరు అని తెలిపారు.

పట్టణ సీఐ గా బాధ్యతలు చేపట్టిన వి.అనిల్ కుమార్

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. పట్టణ ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి.

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 24, ప్రజా జ్యోతి :
ఎల్లవేళలా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మెట్ పల్లి సిఐ గా బాధ్యతలు చేపట్టిన వి.అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మెట్ పల్లి సీఐ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్పల్లి ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా

యువకులు అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఆన్లైన్ మోసాలకు గురికాకుండా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు.మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతో మెట్పల్లిలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.ప్రజలకు అందుబాటులో ఉ ండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని సీఐ అనిల్ కుమార్ తెలిపారు.

మరోమారు టిబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారిగా డాఎవ సముద్రాల విజయ సారథి

రామగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి) :
తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) రాష్ట్ర కోశాధికారిగా పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలానికి చెందిన శ్రీ భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్. సముద్రాల.విజయసారథి వరుసగా 3వసారి ఎన్నికయ్యారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో జరిగిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నికలలో నూతన అధ్యక్షులుగా మోతుకూరు రామేశ్వరశర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర శర్మ, కోశాధికారిగా డాక్టర. సముద్రాల విజయసారథిలు ఎన్నికైనట్లు ఎన్నికల

నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ తెలిపారు. మూడవ సారి రాష్ట్ర కోశాధికారిగా విజయ సారథి ఎన్నిక కావడం పట్ల పెద్దపల్లి జిల్లా టిబిఎస్ఎస్ఎస్ అధ్యక్షులు గిరిప్రగడ వెంకట కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎదునూరి ప్రభాకర్ రావు, తాడూరి లక్ష్మణరావు, పెండ్యాల మహేష్, వల్లూరు సంపత్ కుమార్ శర్మలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, శు భాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో సంఘ సేవకునిగా గుర్తించి రాష్ట్ర కోశాధికారిగా మూడోసారి ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ విజయసారథి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 24:
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు

సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం గుంపల గ్రామానికి చెందిన ఎం.గట్టయ్య సర్వే నెంబర్ 53/2 లో 8 గుంటలు, సర్వే నెంబర్ 58 సి లో 34 గుంటలు, సర్వే నెంబర్ 58సి/2 లో 6.5 గుంటల భూమి తన తండ్రి నుంచి తన వాటాగా సంక్రమించిందని , ఈ భూమికి తన పేరు మీద పట్టా చేయించి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.మంథని మండలం లక్కారం గ్రామానికి చెందిన పి.విజయ లక్ష్మి, సి.హెచ్. నాగమణి శు క్రవారం పేట గ్రామ శివారులో ఎకరం మండల భూమి ఉందని , ఆ భూమి జాతీయ రహదారి క్రింద పోతుందని, తమకు పరిహారం రెండవ కిస్తే రాలేదని, పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారి మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు .గోదావరిఖని ప్రాంతానికి చెందిన శేషగిరిరావు తనకు రేషన్ కార్డు క్రింద ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని, తనకు అంత్యోదయ కార్డు మార్చగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం నగరం విద్యుత్ నగర్ ప్రాంతానికి చెందిన రుక్సానా ఇందిరమ్మ ఇండ్ల కింద తాను దరఖాస్తు చేసుకున్నానని తన పేరు జాబితాలో రాలేదని తనకు ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మునిసిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఖ

ఆంగ్ల పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు

జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి) , మార్చి- 24:
జిల్లాలో నేడు జరిగిన ఆంగ్ల పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి

మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 5 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7384 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7377 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
–

ఆవిష్కర్త అవార్డు పొందిన రైతుకు ప్రత్యేక అభినందనలు

.... అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మార్చి 24:
ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డి ను అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు.%జ%సోమవారం ప్రజావాణి కార్యక్రమం

సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు, తదితరులు పాల్గొన్నారు.
–

హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా పదోన్నతి..

పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మార్చి 24:
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా సోమవారం నాడు సిపి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉ త్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని

పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లా పంచాయతి అధికారి ఆశలత, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ బాబు రత్నాకర్ చిన్నపిల్లల విభాగం, డాక్టర్ కిరణ్ డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ రామారావు

ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ,ఎన్ సి డి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ మలేరియా, ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ రావు హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉన్న, రాత్రి పూట చమటలు పట్టిన, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తేమాడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టిబి నిర్ధారణ అనంతరం మీకు ఉచితంగా టీబీ మందులు ఆశ కార్యకర్త ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుంది అని చెప్పారు మరియు చికిత్స విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.1,000/- క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుంది అని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే 35 గ్రామ పంచయతిలను క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ప్రకటించడం జరిగింది. టీబీ నీక్షయ మిత్ర గా ముగ్గురు టీబీ వ్యాధి గ్రస్తులకు పోషకాహార సామగ్రిని డాక్టర్ సుబ్బారావు కి పోషణ నిమిత్తం ఒక నెలకు సరిపడ సరుకులను వారికి అందించారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ క్షయ వ్యాధి నీ అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని టీబీ వ్యాధి లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. జిల్లా పంచాయతి అధికారి ఆశలత మాట్లాడుతూ క్షయ వ్యాధి నీ అరికట్టడంలో వారు కూడా తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రతి నెల టీబీ వ్యాధి పైన సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులు టీబీ వ్యాధి గురించి మాట్లాడారు . జిల్లా క్షయ నివారణ అధికారి టీబీ వ్యాధి గురించి మరియు జబ్బు బారిన పడ్డాక తీసుకోవాల్సిన జాగ్రతల గురించి చక్కగా మాట్లాడిన సంజనా సతుపల్లీ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విధ్యర్థినికి మొదటి బహుమతిగా 1,000/- పారితోషికం అందించారు. ఏంజెల్, మమత నర్సింగ్ కాలేజీ ఖమ్మం విద్యార్థినికి రెండవ బహుమతిగా 500/- అందిచారు, మరియు టీబీ వ్యాధి గురించి చక్కని పోస్టర్ తాయారు చేసిన మమత మెడికల్ కాలేజీ విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందించారు, టీబీ చాంపియన్ అనగా టిబి వ్యాధి నుండి పూర్తిగా చికిత్స అయిపోయిన వ్యక్తి తనకు టీబీ వచ్చాక ఎలాంటి సమస్యలు వచ్చాయో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారో మందులు వేసుకున్నప్పుడు ఎలా ఉండాలో వివరించారు. అనంతరం టీబీ వ్యాధి నిర్మూలనకు కృషి చేసిన సిబ్బందికి ఆశ లకు, ఏఎన్ఎం లకు, హెల్త్ సూపర్వైజర్ లకు, అవార్డ్ లను అందించారు.

ఈ కార్యక్రమంలో మమత కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అభ్యుదయ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సతుపల్లీ విద్యార్థులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటికను రక్షించండి

భరత్ నగర్ కాలనీ వాసులఆవేదన.

కారేపల్లి,మార్చి 24, ప్రజా జ్యోతి:

దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని సింగరేణి మండల కేంద్రంలోని భారత్ నగర్ కాలనీ వాసులు అధికారులను వేడుకున్నారు.అందుకు సంబంధించిన వినతి పత్రాలను సోమవారం కాలనీవాసులంతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎమ్మార్వో, కారేపల్లి ఎస్సై,మండల పంచాయతీ అధికారి,మండల నీటిపారుదల శాఖ

అధికారి,గ్రామపంచాయతీ కార్యదర్శిలను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక సంత సమీపంలో గల కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ.... సుబ్బయ్య కుంట సమీపంలో పూర్వం నుండి దళితులస్మశాన వాటికను ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించడం జరిగిందన్నారు.దళిత స్మశానవాటికలో ఆచారం ప్రకారం మా కుటుంబాలలో మరణించిన వారిని ఖననం చేసి సమాధులు నిర్మించుకుంటూ రావడం జరుగుతుందన్నారు.ఇటీవల ఈ స్మశాన వాటికకు సమీపంలో డైరీ ఫార్మ్(పాడి గేదెల పెంపకం) ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దీంతో వ్యర్థం, నీరు స్మశాన వాటికలోకి రావడం వల్ల సమాధులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు శిఖం హద్దులను, స్మశాన వాటిక హక్కులను నిర్ణయించి,డైరీ ఫామ్ నుంచి వచ్చే మురుగునీరు రాకుండా ప్రత్యామ్నాయం కల్పించి,స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని అధికారులను వేడుకున్నారు.ఈ సమావేశంలో కాలనీ పెద్దలు తలారి దేవ ప్రకాష్,మైపా నరసయ్య,మైపా పీరయ్య,సోమందల రాములు,చెవుల శ్రీను,వెంకటాద్రి,తులసి మొక్క శ్రీరాములు,సోమందల నాగరాజు,చెవుల చందు,తడికమల్ల భద్రం,మేదరి వీర ప్రతాప్,ఎల్లంకి పిచ్చయ్య,తలారి అనిల్,ఆదేర్ల బాలకృష్ణ,మేదరి రాజా కుల పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

కారేపల్లి,మార్చి 24, ప్రజా జ్యోతి:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో 10 గంటలకు ప్రారంభమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సురేందర్ సోమవారం తెలిపారు.మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలో ఏప్రిల్ నెల 2023 నుంచి మార్చి 2024 సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన ఆయా పనులపై వచ్చిన అంశాలపై సింగరేణి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సామాజిక తనిఖీ జరుగుతుందని అన్నారు.సంబంధిత అధికారుల ద్వారా గ్రామస్తులు ప్రజా వేదిక ద్వారా సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు.

దేవుడిపై వివక్ష ఎలా భక్తుడా.?

- కష్టాల్లో రాములోరి గుడి.!
- పూజలకు నోచుకోని వైనం
- ఆలయంలో పేరుకుపోతున్న చెత్త
- పట్టించుకోవాలంటున్న భక్తులు

టేకులపల్లి, మార్చి 24, ప్రజాజ్యోతి :

సాధారణంగా మనిషికి ఏమైనా కష్టం, ఇబ్బందులు, సమస్యలు ఉంటే వాటి నుంచి తమను కాపాడాలని దేవుడిని వేడుకోవడం సర్వసాధారణం. కానీ దేవుడికే సమస్య వస్తే ఎవరికీ చెప్పుకుంటాడో తెలియని పరిస్థితి. దేవుడిపై వివక్ష ఎలా భక్తుడా అని రాముడు అడిగే విధంగా ఉన్న రామాలయం పరిస్థితిని బాగు చేసేది ఎవరు అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రామాలయం ప్రాంగణంలో గత కొన్ని రోజులుగా గుడిలో చెత్తాచెదారం పేరుకోవడం వలన పరిశుభ్రమైన వాతావరణంలో పూజలు సైతం చేయని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలా చూస్తుంటే కష్టాల్లో రాముడు గుడి ఉన్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుడి పరిస్థితి కొద్దిగా మెరుగ్గా ఉన్న రాను రాను గుడి పరిస్థితి, గుడి మెయింటెనెన్స్ చాలా దారుణంగా తయారవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కళ్లకు కట్టినట్టుగా చెత్తాచెదారం పేరుకపోవడం అధికారులకు గానీ, ప్రజా ప్రతినిధులకు గాని కనిపించడం లేదా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనుషుల

మధ్య ఎన్ని ఉన్నా మన ఊరిలో ఉన్న గుడి, బడి చక్కబెట్టుకుంటేనే ఊరు బాగుంటుందని పూర్వకాలంలో మన పెద్దలు మన చిన్నతనంలో చెప్పుకునేవారు. మన మండలంలో పురాతనంగా నిర్మించిన ఈ కోదండ రామాలయాన్ని ఎంతో కష్టపడి నిర్మించుకున్నామని గ్రామస్తులు తెలిపారు. ఒక దైవ క్షేత్రంని నిర్మించడం అంటే అంత సులువు కాదని గ్రామస్తులు అంటున్నారు. అయితే అలాంటి దేవాలయాన్ని పట్టించుకోకుండా ఉండడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రామాలయ ప్రాంగణంలో ప్రతి శనివారం వారపు సంత నిర్వహించడం జరుగుతుంది. దాని వేలం పాటం సంబంధించిన ఆదాయాన్ని రామాలయానికి ఉపయోగించాల్సి ఉంటుంది. గతంలో శుభ్రం చేయడానికి ఒక వ్యక్తిని నియమించి నెలనెలా జీతాలు అందించడమే కాకుండా గుడిని ఎంతో శుభ్రంగా ఉంచుకునే వారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని రోజుల నుంచి గుడి శుభ్రం చేయకపోవడం వల్ల చెత్త పేరుకు పోయిందని, దీనివలన ఊరికి ఏమైనా ఇబ్బంది జరుగుతుందా అని గ్రామస్తులు

ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఎప్పటికప్పుడు రామాలయాన్ని శుభ్రంగా ఉంచి నిత్యం పూజా కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు

ఈత... జాగ్రత్త...!

- ఉత్సాహం చాటున పొంచి ఉన్న ప్రమాదం
- చిన్నారులు, యువకులకు అవగాహన తప్పనిసరి!
- అలర్ట్ గా ఉండాలని పోలీస్ శాఖ సూచన

ఇల్లందు, మార్చి 24, ప్రజాజ్యోతి:

వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, వంకల్లో పిల్లలు ఈత కొడుతుండడం సహజం. చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు. వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు సరదా కోసం ఇంకొందరు ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళ్తుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాల్సి ఉంటుంది. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదం కాకుండా సరదా అవుతుంది. వేసవికాలంలో సరదా కోసం ఈతకు వెళ్లడంతో తల్లిదండ్రులకు గుండె కోతగా మారుతుంది. ఈ వేసవికాలంలోనే పదుల సంఖ్యలో చిన్నారులు, యువత సరదాగా ఈత కోసం వెళ్లి నదులు, చెరువులు, బావుల్లో జలసమాధి అవుతున్న ఘటనలు లేకపోలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలకంటే అధికంగా నమోదు కావడంతో వేసవి సెలవుల్లో సేద తీరేందుకు యువత, చిన్నారులు నది తీర ప్రాంతాలు, చెరువులు, బావుల వైపు ఈత కోసం వెళ్తుంటారు. ఈతకు వెళ్లే వారందరికీ తాము వెళ్లే జలాశయం, వాగులు, వంకలు, చెరువులు, కాలువలలో ఉండే బండరాళ్లు లోతైన నూతులు తెలియకపోవటం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇక తల్లిదండ్రులకు నీటిగా గండాలు నిద్ర లేకుండా చేస్తున్నాయి. క్షణకాలంలో ఈత విషయంలో క్షణకాలంలో ప్రాణాలు కోల్పోతుంటారు. చాలా ప్రమాదాల్లో బాధితుడి ప్రాణాలు కాపాడడానికి కొంత సమయం ఉంటుంది. దీనిని వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారు. కానీ నీటిలో మునిగిపోతున్న వారికి ఈ అవకాశం లేదు. నీటిలో మునిగిన వ్యక్తి 2, 3 నిమిషాల కంటే ఎక్కువ సేపు గాలి పీల్చుకోకుండా ఉండలేడు. ఈలోపు ప్రాణాలు కాపాడుకునేందుకు మూడుసార్లు పైకి లేస్తాడని ఇలా జరిగే సమయంలోనే ఎవరైనా గుర్తించి కాపాడితే బయటపడతాడని ఆ తర్వాత బయటకు తీసిన ప్రాణాలు మిగిలే అవకాశాలు తక్కువని వైద్యులు చెబుతున్నారు.

అప్రమత్తత అవసరం

వేసవి మొదలైందంటే చాలు పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం నుండి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గరలోని చెరువులు, వాగులు, వంకలు, బావుల వద్దకు ఈతకు వెళ్తుంటారు. వీరిలో చాలామంది వారికి ఈత రాకపోయినా స్నేహితులు దిగారనో.. ఏమీ కాదన్నా ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిఘా వేసి ఉంచాలి.ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబ్ లు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్ లు దరించేలా చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించవద్దు.జాగ్రత్తలు ఇలా నిపుణులైనా శిక్షకుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్న స్విమ్మింగ్ పూల్ లో ఈత నేర్పించాలి. చిన్నారులను స్విమ్మింగ్ పూల్ వద్ద ఒంటరిగా వదిలి ఉండకూడదు. సేఫ్టీ రింగ్స్, రోప్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఫిట్స్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈతకు వెళ్ళరాదు. వాంతులు, జ్వరం వంటివి ఉన్నప్పుడు స్విమ్మింగ్ చేయకూడదు. పురాతన బావులు, చెరువుల్లో కర్రలు, రాళ్లు ఉంటాయి. తొందరపడి దూకితే అవి పొడుచుకొని మృత్యువాత పడే అవకాశం ఉంది. సెలవులు ముగిసే వరకు పిల్లలను ఒక కంట కనిపెట్టడం మంచిది. పిల్లలు పోటీలు పడి కాలువలు, బావుల్లో దూకడం, ఒకరినొకరు నీటిలో ముంచుకోవడం, దాగుడుమూతలు ఆడడం వంటివి చేయకుండా చూసుకోవాలి. నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట ఈత కొట్టరాదు. నడుము లోతు నీరు ఉండి ప్రవాహం లేని చోట మాత్రమే నేర్చుకోవాలి. ఈత కొట్టే సమయంలో వర్షం పడితే బయటకు రావాలి.

ఈత సరదా విషాదం కాకూడదు: ఎస్. చంద్ర భాను, డిఎస్పి, ఇల్లందు

వేసవికాలం పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకూడదు. పిల్లలు ఎండ వేడి నుండి సేద తీరేందుకు ఈత కొరకు జలాశయాలు, చెరువులు, కాలువలు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదాలను గుర్తించి తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఈతరాని వారు తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలి. ఏది ఏమైనా వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించడం తప్పనిసరి.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

టేకులపల్లి, మార్చి24, ప్రజాజ్యోతి :

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులా నగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి

డాక్టర్ కంచర్ల వెంకటేష్ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 2025 వ సంవత్సరం అంతానికి క్షయ వ్యాధిని భారతదేశం నుండి తరిమి కొట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవడంతోనే సాధ్యపడుతుందని ఉన్నారు. 15 రోజులకు మించి దగ్గు తగ్గినప్పుడు తెమడ రక్తంపడటం జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని క్షయ వ్యాధి మందులతో పూర్తిగా తగ్గిపోతుందని వ్యాధి పూర్తిగా తగ్గిపోయేంతవరకు ప్రభుత్వమే అత్యంత ఖరీదైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం నెలకు ₹1000 రోగి బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని ఇలాంటి సౌకర్యాలు ప్రైవేట్ ఆసుపత్రిలో ఉండవని వ్యాధి లక్షణాలు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మందులు వాడుతూ వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారందరూ కూడా క్రమం తప్పకుండా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని వైద్యాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,టీబి నోడల్ ఆఫీసర్ నాగుబండివెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు కౌసల్య సింగ్, గుజ్జా విజయ, ల్యాబ్ టెక్నీషియన్ రాజు నాగలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి శైలజ , రుక్సానా, రజిత , విజయ ,కిరణ్ కుమారి , సైదమ్మ ,వెంకటరమణ,ధనసరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విద్యార్థులు,యువత ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, పట్టుదల,దీక్షాదక్షలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉద్బోధించారు.ది తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (రూరల్-టీటీడీసీఏ)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎంపీ రవిచంద్ర ప్రారంభించారు.తెలంగాణ జిల్లాలకు చెందిన గ్రామీణ-అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ(ఏయూసీఏ)జట్లకు మధ్య జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శంషాబాద్ విమానాశ్రయానికి చేరువలో తొండుపల్లి వద్ద ఎంపీస్ క్రికెట్ మైదానంలో సోమవారం నుంచి ఈనెల 31వతేదీ వరకు జరిగే ఈ టోర్నమెంటులో అండర్ -17 జట్లు పాల్గొంటున్నాయి.ఎంపీ రవిచంద్ర టాస్ వేసి, బ్యాటింగ్ చేసి ఈ పోటీలను ప్రారంభించి క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ,ఈ ఆటకు మన దేశంలో రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతున్నదన్నారు.ఇటీవల దుబాయ్ లో జరిగిన వరల్డ్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను సుమారు 100 కోట్ల మందికిపైగా టీవీలకు అతుక్కుపోయి చూశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని,ఇందులో కూడా మంచి భవిష్యత్తు ఉందన్నారు.తాను చదువుకునే రోజుల్లో క్రికెట్, వాలీబాల్ ఆడేవాడినని,ఆటల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని, ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని చెప్పారు.క్రికెట్ దిగ్గజాలైన కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలను ఆదర్శంగా తీసుకుని అకుంఠిత దీక్షతో గొప్ప క్రీడాకారులుగా ఎదిగాల్సిందిగా ఎంపీ వద్దిరాజు క్రికెటర్లను ఆశీర్వదించారు.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు, స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి అభిమాని అని,గత కొన్నేళ్లుగా క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు

మరికల్ పోత సుధీర్ కుమార్, అమెరికా యూత్ క్రికెట్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కొలిపాక,మతీన్, రాఘవరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.పోటీలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులకు ఒగ్గు డోలు కళాకారులు ఘన స్వాగతం పలికారు.టీటీడీసీఏ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి ఎంపీ రవిచంద్ర, సుధీర్ కుమార్ తదితర ప్రముఖులకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా అండర్ - 17 క్రికెటర్లతో ఎంపీ రవిచంద్ర కరచాలనం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ టోర్నమెంట్ సందర్భంగా భారత్, అమెరికా దేశాల జాతీయ గీతాలను ఆలపించారు.

జర్జర్నలిస్టు లకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చ్ 24, ప్రజాజ్యోతి :

జర్నలిస్టులకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలని , జర్నలిజం వృత్తిలో నిత్యం ఆనేక ఓడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం కోసం , సమాజాన్ని మేల్కొలిపేలా వార్తలు రాస్తూ, చాలి చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న జర్నలిస్టు లకు ఇండ్ల స్థలం కోసం కోట్ల

రూపాయలు చెల్లించాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా అని ప్రశ్నించారు. సమాజ హితం కోసం పాటు పడుతున్న విలేకరులకు నగదు చెల్లించి స్థలం కొనుక్కోమని చెప్పడం దారుణమని ఇకనైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఇండ్ల స్థలం తో పాటు ఇందిరమ్మ ఇంటిని సైతం మంజూరు చేయాలని, ఈ అంశంపై అసెంబ్లీ లో ప్రస్థావించేలా మా పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల శిబిరానికి హాజరై మద్దతు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు గొదుగు శ్రీధర్, నాయకులు జెల్లరపు శ్రీనివాస్, చింతల చెర్వు శ్రీనివాస్, పాల్వంచ మండల అధ్యక్షుడు రాపాక రమేష్, గుంపుల మహేష్, ఏ. శరత్ బాబు, లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోతు గాంధీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

కారేపల్లి,మార్చ్ 24, ప్రజా జ్యోతి: రంజాన్ మాసంలో పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులను మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు. సింగరేణి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సుమారు 152 పేద ముస్లిం కుటుం బాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు మహమ్మద్ బాబు చేతుల మీదుగా అందచేశారు.పేద ముస్లింలకు నిత్యావసరాలు పంపిణీ చేయడం అదృష్టంగా,పుణ్య కార్యంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా గౌసుద్దీన్ అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే పేద ముస్లింలకు రంజాన్ తోఫా ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ వార్డు సభ్యులు ఖళీలుల్లా ఖాన్, చాంద్ మియా,ఉద్యమకారుడు సోమందుల నాగరాజు,సద్దాం, ఫిరోజ్,ముస్తఫా, మోసిన్, హజార్,అబ్దుల్ వాహెబ్,షేక్ ఆసిఫ్,టోహిన్,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పంటల మార్పిడి విధానం అమలుపై రైతులు దృష్టి సారించాలి

రైతులలో నమ్మకం కలిగించేలా వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయాలి

మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, వైరా కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించిన మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 1950 తరువాత దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి, హరిత విప్లవం లక్ష్యంగా కృషిచేసి ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే

స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా కూడా రైతులు నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవసరమైన సహాయ, సహకారాలు, మార్కెటింగ్ అవకాశాలు చూపకపోవడం వల్ల వరి పంట విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గతంలో సంవత్సరానికి 40 వేలు ఎకరానికి వరిపై వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ ఆధ్వర్యంలో 7 శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న చట్టాలు, వ్యవస్థ నుంచే మంచి మార్పు తీసుకుని రావచ్చని అన్నారు. యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం యాదాద్రి, వరంగల్ ఆర్. ఏ.ఆర్.ఎస్. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి, డిడిఏ సింగా రెడ్డి, ఆర్.ఈ. ఏ.సి. మెంబర్ టి. రాణాప్రతాప్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం వ్యవసాయ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

మొదటిపేజీ తరువాయి..

పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం

నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

హైదరాబాద్ నగరాభివృద్ధిపై కెపి వివేకానంద్ విమర్శలు

కుత్బుల్లాపూర్ మార్చ్ 24(ప్రజా జ్యోతి): తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం "హైదరాబాద్ నగరాభివృద్ధిలో వివిధ శాఖలకు నిధుల కేటాయింపులు, నిధుల విడుదలపై" జరిగిన చర్చలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. గత బడ్జెట్ లో జీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు కేటాయించినా రూ.1200 కోట్లే విడుదల చేశారు. అదేవిధంగా హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించినా ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు ఇచ్చారు. మెట్రో విస్తరణలో భాగంగా రాయదుర్గం - ఎయిర్ పోర్ట్ మార్గాన్ని ప్రభుత్వం ఇప్పటికే రద్దుచేసింది, దీనిపై ప్రభుత్వం మరోమారు పునరాలోచన చేయాలి.మెట్రోకు రూ.1100 కోట్లు కేటాయిస్తే.. రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారు. మూసీ ప్రాజెక్టుకు రూపాయలు 1500 కోట్లు కేటాయించినా కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారు. గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేశారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో ఊహల నగరంలో విహరిస్తూ ఉన్న నగరమైన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీస్తున్నారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు అడిగితే..రూ.3100 కోట్లే కేటాయించారు.జలమండలికి ఇప్పటికే రూ.1500 కోట్లు అప్పులున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెద్దలు కేసీఆర్ 1062 కోట్లతో కొండపోచమ్మ నుంచి 10 టీఎంసీల తరలింపునకు చర్యలు చేపట్టగా, గోదావరి 2,3 ఫేస్ కింద మల్లన్న సాగర్ నుంచి మరో 6 వేల కోట్లు భారం పడేలా ఈ ప్రభుత్వం ప్లాన్ మార్చింది. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రజలపై 6 వేల కోట్ల భారాన్ని మోపుతున్నారు. ఉమ్మడి పాలనలో జలమండలి ముందు నీళ్ల కోసం ధర్నాలు జరిగేవి. కేసీఆర్ హయాంలో అందరికి సరిపడినన్ని నీళ్లిచ్చారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు పడినా ట్యాంకర్లు ఎందుకు పెరిగాయి... గోదావరి 2,3 దశలు పూర్తికావడానికి రెండు మూడేళ్లు పడుతుంది. సాగర్ నుంచి 270 ఎంఎల్డీ కృష్ణా నీళ్లు హైదరాబాద్ వస్తున్నాయి. రూ.800 కోట్లు ఖర్చు చేస్తే కోదండాపూర్ నుంచి నీళు తేవొచ్చు. రాబోయే వేసవిలో నీటి అవసరాలపై జలమండలికి వేసవి కార్యాచరణ ప్రణాళిక లేదు. నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ వచ్చింది. కేసీఆర్ హయాంలో చేపట్టిన సుంకిశాల 80 శాతం పూర్తయ్యింది. ఈ పనులు పూర్తి స్థాయిలో పూర్తవుతే

సాగర్ లో డెడ్ స్టోరేజ్ సమస్య ఉండదు. మెగా కంపెనీ నిర్లక్ష్యం వల్ల సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలింది. మెగా కంపెనీ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పలేదు. డెడ్‌స్టోరేజీ నుంచి తరలించే మోటర్ల ఖర్చు మెగా కంపెనీ భరించాలి. కేసీఆర్ హయాంలో హెచ్ఎండీఏ ఆదాయం నెలకు రూ.120 కోట్లుండేది. కానీ గత ఏడాదిగా హెచ్ఎండీఏ ఆదాయం రూ.50 కోట్లు దాటడం లేదు. హెచ్ఎండీఏని భూములు అమ్ముకోవాలని ప్రభుత్వం చెబుతోంది. కానీ హైడ్రా వల్ల భూములు కూడా అమ్ముకోలేని పరిస్థితి. కేసీఆర్ హయాంలో 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా. ఇప్పుడు హైదరాబాద్‌లో మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. కేసీఆర్ హయాంలో గ్రేటర్ గ్రిడ్ ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 72 సబ్ స్టేషన్లు అవసరమని గతంలోనే అధికారులు ప్రతిపాదనలు ఇచ్చారు. కానీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఒకేసారి 200 సబ్‌స్టేషన్లకు టెండర్లు పిలవగా, పనులు లాభదాయకంగా లేదని కంపెనీ వెనక్కిపోయింది. హెచ్ సిటీ పనులు ప్రారంభించినా..సమీక్షలు లేవు..పట్టింపులేదు. ఇంతపెద్ద హైదరాబాద్ నగరం నుంచి మంత్రి లేరు. ఎస్ఆర్డీపీ, ఎస్ఎన్డీపీ రెండో విడత పనులు కొనసాగించాలి. ఎలివేటెడ్ కారిడార్ల పనులు ఏడాదైనా అతీగతీలేదు. 200 కోట్లతో చేపడుతున్న మియాపూర్-గండిమైసమ్మ రోడ్డు పనులలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి క్లియరెన్స్ లేక ముందుకు సాగడం లేదు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. జీహెచ్ఎంసీ పరిధిలో 40 శాతం వీధిలైట్లు వెలగడం లేదు. గత సంవత్సరన్నర కాలంగా అసలు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో హైదరాబాద్ నగరంలో చీకట్లు అలుముకున్నాయి. శాంతిభద్రతల నిర్వహణకై టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర పరిధిలో లక్ష కెమెరాలను ఏర్పాటుచేసినా వాటి నిర్వహణ లోపంతో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుంది. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను గుర్తించి మా నాయకులు, కార్మిక పక్షపాతి, పెద్దలు కేసీఆర్ వేతనాలను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 7వేల నుంచి 12 వేలకు పెంచడం జరిగింది. 2023 ఎన్నికలలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే 18 వేలకు జీతాలను పెంచుతామంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారు ఇచ్చిన హామీ ప్రకారం పారిశుద్ధ కార్మికులకు 18 వేల జీతాన్ని అందజేయాలి. యంత్రాలతో రోడ్లను వచ్చేందుకు రాంకీ సంస్థకు పనులు అప్పజెప్పినా, అది ఆచరణ సాధ్యం కాకపోవడంతో రోడ్లను కార్మికులే ఊడుస్తున్నారు. రోడ్లు ఊడ్చేది కార్మికులైనా బిల్లులు మాత్రం రాంకీ కి వెళ్తున్నాయి. ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో ప్రభుత్వం గృహ నిర్మాణాలకు వ్యాపార నిర్మాణాలుగా ఆస్తి పన్నులు విధిస్తుంది. యాభై, 60 గజాల ఇండ్ల వారికి కూడా 100% పెనాల్టీ లతో మూడు సంవత్సరాల ముందుగా టాక్సీలను వసూలు చేయడం అత్యంత బాధాకరం. 50, 60 గజాల ఇండ్లలో గతంలో ఉన్న ఆస్తి పనులనే వసూలు చేసి ఆస్తి పన్ను బెడద నుండి వారిని తప్పించాలి. గత సంవత్సరన్నర కాలంగా కుత్బుల్లాపూర్ లోని నిజాంపేట్, దుండిగల్ మండలాల పరిధిలోని పలు ప్రాంతాలలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. ఇది ఎంతలా అంటే ఆయా ప్రాంతాలలోని ప్రజలు బయటికి వచ్చి తమ నిరసనను తెలియజేస్తున్నారు. కాలుష్య నియంత్రణలో ప్రభుత్వ చేతగానితనం స్పష్టంగా కనబడుతుంది. నగరంలోని జనాభా పెరుగుదలకు అనుగుణంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నలుమూలల నిర్మించ తలపెట్టిన టీమ్స్ ఆసుపత్రుల పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనుల పూర్తిపై ప్రభుత్వం 8- 9 నెలల్లో పూర్తి చేస్తామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. నో ఎల్ఆర్ఎస్ నో బిఆర్ఎస్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారి మాటను నిలబెట్టుకుంటూ పేదలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ స్కీం ను వర్తింప చేయాలి. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ పిల్ల సముదాయాల వద్ద హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను నిర్మించేందుకు స్థలాలను కేటాయించాలి. కొంపల్లి లోని సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రక్కనగల సర్వే నెంబర్ 25 లో ఇప్పటికే జర్నలిస్టుల కాలనీ తో పాటు ఇతర కాలనీలవాసులకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతామంటే హెచ్ఎండిఏ అధికారాలు ఎన్ఓసి ఇవ్వడం లేదు. హైదరాబాద్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా దెబ్బతిందని, మార్పు కావాలి అని కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రచారాన్ని నమ్మి కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి కాంగ్రెస్ కి ఓటు వేశానని, ఆ మార్పు వారి ప్రాణానికి ముప్పు అవుతుందని ఊహించలేదని, హైడ్రా రాకతో ప్లాట్లు అమ్ముడుపోక చివరికి ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు 40 వేల కోట్ల రూపాయల అని ఒకసారి మంత్రి చెప్పి, 1,78,950 కోట్లు అని మరోమారు ముఖ్యమంత్రి చెప్పి ప్రజలను తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నారు. ఫార్మాసిటీ రద్దు, ఫార్ములా - ఈ రద్దు, రాయదుర్గం-ఎయిర్పోర్ట్ మెట్రో రద్దు అంటూ అన్ని రద్దు చేసుకుంటూ పోతే తెలంగాణలో వాళ్ళు పెట్టేందుకు ఎవరు ముందుకు వస్తారని అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు మమ్మల్ని ఎవరూ నమ్మట్లేదని సీఎం రేవంత్ రెడ్డి అనడం చూస్తుంటే, రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు నిజమా...? సీఎం చెప్పింది నిజమా...? అనే దానిలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని, తెలంగాణలో పెట్టుబడుల అంశంపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 2023 - 24 నాటికి 2.41 లక్షల కోట్ల రూపాయల ఎగుమతులతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిస్థితి పరిచి 2.75 లక్షల ఉద్యోగాలను కల్పించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో కేవలం 41 వేల ఉద్యోగాలు, రెండవ సంవత్సరం 25 వేల ఉద్యోగాలను మాత్రమే సృష్టించగలిగారని, ఈ విధంగా పోతే వచ్చే సంవత్సరం ఎన్ని ఉద్యోగాలు ఇస్తారనే దానిపై ప్రభుత్వానికి అవగాహన లేదు. తెలంగాణ రైజింగ్ అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైజింగ్ విషయం పక్కన పెడితే తెలంగాణ స్థాయి పడిపోకుండా చూస్తే చాలు. ఫోర్త్ సిటీ లో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం అసలు ఫోర్త్ సిటీకి జాగా తెచ్చింది కెసిఆర్ అనే విషయాన్ని ఎందుకు ఒప్పుకోరు...? బిఆర్ఎస్ ప్రభుత్వహయంలో మున్సిపల్ శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా - ఈ రేస్ నిర్వహణతో హైదరాబాద్ నగరానికి ప్రపంచఖ్యాతిని తీసుకువస్తే అందులో ఏదో జరగరాని తప్పు జరిగిందన్నట్టు గద్వాల్ పెట్టిన ప్రభుత్వం 2032లో ఒలంపిక్స్ ను హైదరాబాదు నగరంలో 2 లక్షల కోట్లతో నిర్వహిస్తామనడం చూస్తుంటే.... గూట్ల రాయితీయనోడు...? ఎట్ల రాయితీస్తా అన్నాడంటా...? అనే విధంగా ఉంది.

బోగీలో ఒంటరి యువతిపై అత్యాచానికి యత్నం

మొదటిపేజీ తరువాయి..

దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా

విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి..

లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ

విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిండచం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్స్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్ప